ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



యాదాద్రి భువనగిరి

5

శుక్రవారం 8 మార్చి 2024

హెల్ప్‌లైన్ నంబర్లు

దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ శాఖ టోల్‌ఫ్రీ నెంబర్ 18005728980

నల్లగొండ : 18004251442

యాదాద్రి : 1800 425 7106

సూర్యాపేట : 1800 425 1972

చికెన్ ధరలు

గుడ్డు డజన్ ధర : 65

జిల్లా	లైవ్	డ్రెస్	స్కిన్‌లెస్
యాదాద్రి	రూ.138	200	228
సూర్యాపేట	రూ.130	200	230
నల్లగొండ	రూ.160	230	260

ఉష్ణోగ్రత గరిష్ఠం 36.0 । కనిష్ఠం 23.4

ఓం నమః శివాయ

శివరాత్రి వేడుకలకు జిల్లాలోని ఆలయాలు ముస్తాబయ్యాయి. వేసవి కావడంతో ఆలయాల్లో చలువ పందిళ్లు, తాగునీటి వసతి కల్పించారు. భక్తులు అధిక సంఖ్యలో వచ్చే ఆలయాల్లో భారీ కేడ్లు ఏర్పాటు చేశారు. నేడు శివరాత్రిని పురస్కరించుకొని భక్తులు ఉపవాస దీక్షలు, జాగరణ చేయనున్నారు. ఆలయాల్లో రోజంతా పూజలు, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. జిల్లాకేంద్రంలోని పచ్చలకట్ట సోమేశ్వరాలయాన్ని విద్యుద్దీపాలంకరణలో ముస్తాబు చేశారు. అలాగే దక్షిణేశ్వర స్వామి, భవానీ రామలింగేశ్వర, కాలభైరవ, ఆజాద్ రోడ్డు, బ్రాహ్మణవాడ, శివాలయాలతో పాటు పట్టణంలోని అన్ని ఆలయాల్లో శివరాత్రి వేడుకలను నిర్వహించనున్నారు. శివపార్వతుల కల్యాణోత్సవాలను, లింగోద్భవ పూజలను జరుపనున్నారు. శివరాత్రిని పురస్కరించుకొని పట్టణంలో పండ్లు, పూజా సామగ్రి విక్రయాలు పెరిగాయి.

● భువనగిరి టౌన్



బీబీనగర్ మండలం మహదేవ్‌పూర్‌లో అక్కన్న మాదన్న ఆలయంలో శివలింగం

7



భువనగిరిలో ముస్తాబైన శివాలయం



యాదగిరిక్షేత్రంలో శివకల్యాణ తంతులో భాగంగా తాళిబొట్టు చూపుతున్న అర్చకులు

యాదగిరికొండపై నేత్రపర్వంగా శివపార్వతుల కల్యాణం

- పట్టువస్త్రాలు సమర్పించిన దేవస్థాన అధికారులు
- 11 నుంచి యాదగిరీశుడి వార్షిక బ్రహ్మోత్సవాలు

7

మహిళా అభ్యుదయమే..

దేశాభ్యుదయం

- జిల్లా ప్రధాన న్యాయాధికారి జయరాజు
- ఘనంగా మహిళా దినోత్సవం



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా న్యాయాధికారి జయరాజు

భువనగిరి రూరల్, మార్చి 7: మహిళా అభ్యుదయమే.. దేశాభ్యుదయమని జిల్లా ప్రధాన న్యాయాధికారి ఏ.జయరాజు అన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ, భువనగిరి న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో మహిళా న్యాయవాదులు, కోర్టు సిబ్బందికి ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మ ప్రేమకన్నా గొప్పది ఈ ప్రపంచంలో ఎక్కడా లేదని, స్త్రీమూర్తిని గౌరవించినప్పుడే నాగరిక సమాజం నెలకొంటుందన్నారు. అనంతరం ఆటల పోటీల విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. కార్యక్రమంలో అదనపు జిల్లా న్యాయమూర్తి కె.మారుతీదేవి, అదనపు సీనియర్ సివిల్ జడ్జి కే.దశరథ రామయ్య, అదనపు జూనియర్ సివిల్ జడ్జి జి.కవిత, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగారం అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండి అన్ని రంగాల్లో రాణించాలని అదనపు జిల్లా న్యాయమూర్తి కే.మారుతీ దేవి అన్నారు. న్యాయసేవాధికార సంస్థ, అనాజీపురం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. మహిళల కోసం ప్రత్యేక చట్టాలున్నాయన్నారు. సమావేశంలో అదనపు సీనియర్ సివిల్ జడ్జి కే.దశరథ రామయ్య, అదనపు జూనియర్ సివిల్ జడ్జి జి.కవిత, ఎంపీటీసీ గునుగుంట్ల కల్పన, మాజీ సర్పంచ్ హేమలత తదితరులు పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో రాణిస్తున్న మహిళలు : కలెక్టర్



మాట్లాడుతున్న కలెక్టర్ హనుమంతు కే.జెండగే

భువనగిరి టౌన్: అందివచ్చిన అవకాశాలను సమర్థంగా సద్వినియోగం చేసుకుంటూ మహిళలు అన్నిరంగాల్లో రాణిస్తున్నారని కలెక్టర్ హనుమంతు కే.జెండగే అన్నారు. గురువారం భువనగిరిలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో ఆయన మాట్లాడారు. వ్యవసాయ కూలీ నుంచి యుద్ధ విమానాలు నడిపే స్థాయికి భారతీయ మహిళలు ఎదగడం అభినందనీయమన్నారు. దేశ మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే చొరవతో వందల సంవత్సరాల క్రితమే అక్షరాస్యులైన మహిళలు నేడు ఉన్నత విద్యావంతులుగా మారారని చెప్పారు. భ్రూణ హత్యలు నివారించాలని, లింగ నిర్ధారణ పరీక్షలను నిర్మూలించాలని చెప్పారు. ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వం కల్పిస్తున్న రుణ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పర్వతారోహకురాలు పి.అన్వితారెడ్డి జిల్లా మహిళలకు గర్వకారణమన్నారు. రాజకీయాలు, ఉద్యోగాలు, వ్యాపారాల్లో రాణిస్తూనే కుటుంబంలో కీలకపాత్ర పోషిస్తూ సమాజ వృద్ధికి మహిళలు చేస్తున్న కృషి ఎనలేనిదన్నారు. జిల్లాలోని పలువురు మహిళలకు ఉత్తమ మహిళా అవార్డులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో సీడబ్ల్యూసీ చైర్మన్ బండారు జయశ్రీ, ఎంపీపీలు నరాల నిర్మల, గోపగాని బాలమణి, తండ మంగమ్మ, జడ్పీటీసీలు తోటకూర అనురాధ, సుబ్బూరు బీరు మల్లయ్య, వాకిటి పద్మ, మునిసిపల్ కౌన్సిలర్లు కుశంగుల ఎల్లమ్మ, నల్లమాస సుమ, వైస్ ఎంపీపీ ఉమా, జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, సీడీపీవోలు స్వరాజ్యం, జోష్న, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధి డాక్టర్ ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

యువత వాయు సేనలో చేరాలి

- వాయిసేన వింగ్ కమాండర్ గురుప్రీత్ అథవాల్



సమావేశంలో మాట్లాడుతున్న గురుప్రీత్ అథవాల్

భువనగిరి టౌన్, మార్చి 7: దేశం కోసం పని చేయాలనుకుంటున్న యువతీ యువకులు వాయు సేనలో చేరాలని వాయుసేన వింగ్ కమాండర్ గురుప్రీత్ అథవాల్ అన్నారు. అగ్నివీర్ వాయుపై గురువారం భువనగిరిలోని ఎస్ఎల్ఎన్ఎస్ డిగ్రీ, పీజీ కళాశాలతోపాటు వేర్వేరు కళాశాలల్లో నిర్వహించిన అవగాహన సమావేశాల్లో ఆమె మాట్లాడారు. 17 నుంచి 21 సంవత్సరాల వయస్సు గల యువత వాయుసేనలో చేరేందుకు అర్హులని, ఈ మేరకు జూన్ లేదా జూలైలో నోటిఫికేషన్ రానున్నట్లు తెలిపారు. మూడు దశల్లో ఎంపిక విధానం ఉంటుందని, ఉద్యోగాలకు ఎంపికైన వారు నాలుగేళ్లపాటు వాయు సేనలో పనిచేయాల్సి ఉంటుందన్నారు. పూర్తిస్థాయి వసతులతోపాటు రూ.30వేలనుంచి రూ.40వేల వరకు వేతనం లభిస్తుందన్నారు. నాలుగేళ్లలో చూపిన ప్రతిభ ఆధారంగా వాయుసేనలో పూర్తిస్థాయిలో నియామకాలకు 25శాతం రిజర్వేషన్ ఉంటుందన్నారు. పలు అంశాలపై అవగాహన కల్పించారు. వాయుసేన అధికారి ఎస్.సందీప్, జిల్లా సీఎంవో పెసరు లింగారెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

కమ్ముకుంటున్న

కరువు ఛాయలు



నల్లగొండ మండలం కొత్తపల్లిలో ఎండుతున్న పొలంలో పశువులను మేపుతున్న రైతు

నెర్రెలు బారిన పొలం, తక్కువ ధారపోస్తున్న బోరు

- నీరందక ఎండుతున్న వరి, పండ్ల తోటలు
- కొత్త బోరుబావులను తవ్విస్తున్న రైతులు
- 500 అడుగులకు మించి వేసినా నీళ్లుపడని దుస్థితి
- రిజర్వాయర్ల ద్వారా చెరువులు నింపాలని రైతుల డిమాండ్

నల్లగొండ, మార్చి 7 (ఆంధ్రజ్యోతిప్రతినిధి): ఉమ్మడి జిల్లాపై కరువు ఛాయలు కమ్ముకుంటున్నాయి. యాసంగిలో తక్కువ విస్తీర్ణంలో సాగైన పంటలు సైతం చేతికందే పరిస్థితి కనబడటం లేదు. పండ్ల తోటలకూ నీటి ఎద్దడి ఏర్పడింది. సాగుచేసిన పైర్లను దక్కించుకునేందుకు, పండ్ల తోటలను బతికించుకునేందుకు రైతులు బోరుబావులు తవ్విస్తున్నారు. లక్షల రూపాయల వ్యయంతో 500అడుగుల లోతువరకు బోర్లు వేస్తున్నా, చుక్కనీరు పడకపోవడంతో అన్నదాతల్లో నైరాశ్యం నెలకొంది. జిల్లా వ్యాప్తంగా ఆయకట్టు, నాన్‌ఆయకట్టు అనే వ్యత్యాసం లేకుండా, యాసంగి పంటలు, ఉద్యానపంటలనే భేదం లేకుండా అన్ని ప్రాంతాల్లో, అన్ని పంటలూ చేతికందని దుస్థితి ఏర్పడింది. ప్రభుత్వం స్పందించి ఎగువన ఉన్న కర్ణాటక రాష్ట్రంతో మాట్లాడి నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు కనీసం ఆరు టీఎంసీల నీటిని విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని, తద్వారా ఆయకట్టుకు, ఏఎమ్మార్పీ, వరద కాల్వల ద్వారా నీటిని విడుదల చేసి చెరువులు నింపితే భూగర్భజల మట్టం పెరిగి నష్ట తీవ్రతను కొంతవరకైనా నివారించే అవకాశం ఉందని రైతు సంఘాల నాయకులు, రైతులు పేర్కొంటున్నారు.

ఎండుతున్న వరి, పండ్ల తోటలు

నల్లగొండ జిల్లాలోని నాగార్జునసాగర్, ఏఎమ్మార్పీ ఆయకట్టు ప్రాంతంతో పాటు మెట్ట ప్రాంతాల్లో బోరు బావుల కింద యాసంగిలో సాధారణ సాగు 5.95 లక్షల ఎకరాలు కాగా, ఈ ఏడాది యాసంగిలో కేవలం 2.35లక్షల ఎకరాల్లో పంటలు సాగయ్యాయి. అందులో వరి సుమారు 1లక్ష ఎకరాల్లో, వేరుశనగ 50వేల ఎకరాల్లో సాగైంది. మిగతా పంటలను రైతులు సాగు చేశారు. ప్రాజెక్టుల కింద క్రాప్ హాలిడే ప్రకటించినా, రైతులు బోర్ల ఆధారంగా, ఏదోరకంగా తడులకు నీరందుతుందనే విశ్వాసంతో వరిసాగు చేశారు. పంటలు కంకి దశలో ఉన్న ప్రస్తుత సమయంలో కాల్వలకు నీరురాకపోవడం, బోరుబావుల్లో నీరు అడుగంటడంతో యాసంగిలో సాగుచేసిన వరి ఎండుతోంది. ఇప్పటికే ఎకరాకు కనీసంగా రూ.20వేల వరకు పెట్టుబడులు పెట్టిన రైతులు పంట ఎండిపోతే ఆ మొత్తాన్ని నష్టపోవాల్సి వస్తుందనే ఆందోళనలో ఉన్నారు. జిల్లాలోని పలు ప్రాంతాల్లో బోర్ల కింద నాలుగు ఎకరాలు సాగుచేస్తే ఎకరం, ఎకరంన్నరకే నీరందుతుండడంతో ఆ మేరకే తడులు ఇస్తూ మిగిలిన పైరులో పశువులను మేపుతున్నారు. నీటి తడులివ్వలేని పరిస్థితి ఇలాగే కొనసాగితే జిల్లా వ్యాప్తంగా సాగైన పంటల్లో 70శాతం నష్టపోయే ప్రమాదముందని రైతులు ఆందోళన చెందుతున్నారు. వరి పైరుతో పాటు జిల్లా వ్యాప్తంగా మెట్ట ప్రాంతాల్లో సాగైన 60వేల ఎకరాల బత్తాయి, మరో 12వేల ఎకరాల నిమ్మ తోటలకూ నీటిఎద్దడి నెలకొంది. పండ్ల తోటలు ఇప్పటికే వాడిపోవడం మొదలవడంతో ఈసారి దిగుబడి కోల్పోవాల్సి వస్తుందనే ఆందోళన రైతుల్లో ఉంది.

మళ్లీ బోరుబావుల తవ్వకాలు

మెట్ట ప్రాంతాలైన నల్లగొండ, దేవరకొండ డివిజన్లలో భూగర్భజలాలు అడుగంటడంతో పండ్ల తోటలకు తీవ్ర నీటి ఎద్దడి ఏర్పడింది. మరోవైపు సాగర్ ఆయకట్టుకూ నీటివిడుదల లేకపోవడంతో పంటను దక్కించుకునేందుకు రైతులు బోర్లపై ఆధారపడుతున్నారు. ఇప్పటికే జిల్లాలో భూగర్భజలాలు అడుగంటడంతో, రైతులు కొత్త బోర్లు వేస్తున్నారు. రెండు నెలల క్రితం వరకు 120 నుంచి 150అడుగుల లోతులో నీరు సమృద్ధిగా లభిస్తే, ప్రస్తుతం కనీసం 400 నుంచి 500 అడుగుల వరకు బోర్లు వేసినా నీరు అందడం లేదు. బత్తాయి తోటలున్న గ్రామాల్లో ఖర్చుకు వెరవకుండా రైతులు బోర్లు వేయిస్తున్నారు. నల్లగొండ, దేవరకొండ డివిజన్లలో నిత్యం బోరుబావులు తవ్వే రిగ్గుల సందడి నెలకొంది. నల్లగొండ, తిప్పర్తి, కనగల్, గుర్రంపోడు, కొండమల్లేపల్లి మండలాల్లో కొందరు రైతులు పదుల సంఖ్యలో బోర్లు వేయిస్తున్నారు. పండ్ల తోటలున్న గ్రామాల్లో ఈ సీజన్‌లో ఒక్కో గ్రామంలో దాదాపు 50 నుంచి 100 వరకు బోరుబావులు తవ్విస్తున్న పరిస్థితి ఉంది. లక్షల రూపాయల ఖర్చుతో బోర్లు వేస్తున్నా ఫలితం దక్కకపోవడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు.

బత్తాయి తోటల పరిస్థితి ఇలా..

- గుర్రంపోడు మండలం పోచంపల్లి గ్రామంలో 350 ఎకరాల్లో బత్తాయి తోటలు ఉన్నాయి. ప్రస్తుత యాసంగిలో వరి 150 ఎకరాల్లో సాగైంది. కేవలం బోరుబావులే సాగుకు ఆధారం కావడం, ప్రస్తుతం భూగర్భజలాలు అడుగంటడంతో పండ్ల తోటల రైతులు ఆందోళన చెందుతున్నారు. గ్రామంలో గతంలో వేసిన బోర్లు 360 వరకు ఉండగా, నీళ్లు అడుగంటుతున్నకొద్దీ ఇటీవల మరో 60 బోరుబావులను రైతులు వేయించారు. గతంలో 120 అడుగుల వరకు బోరుబావుల్లో నీరుంటే, ప్రస్తుతం 250 అడుగులవరకు బోర్లు వేసినా నీరు పడని దుస్థితి నెలకొంది. నీటికోసం ఎంతవరకైనా బోర్లు తవ్వాలనే పట్టుదలతో రైతులు ఈ గ్రామంలో చివరికి 500 అడుగులవరకు బోర్లు వేయిస్తున్నా, నీటిజాడ లేకపోవడంతో ఆందోళన చెందుతున్నారు.
- కనగల్ మండలం చర్లగౌరారం గ్రామంలో 200 ఎకరాల్లో బత్తాయి, నిమ్మతోటలు సాగవుతుండగా, యాసంగిలో సుమారు 900 ఎకరాల్లో వరి సాగవుతోంది. గ్రామంలో ఇప్పటికే 400వందల బోరుబావులు ఉన్నాయి. తాజాగా నీటి వినియోగం పెరగడంతో భూగర్భజలాలు అనూహ్యంగా పడిపోవడంతో, గతంలో 80 నుంచి 100 అడుగుల లోతులో భూగర్భజలాలు లభ్యమైతే, ప్రస్తుతం 250 అడుగులవరకు బోరువేసినా నీళ్ల పడడం లేదు. ప్రస్తుతం నీళ్ల అడుగంటడడంతో ఇటీవల మరో 50 బోరుబావులు వేయించినా చుక్కనీరు రాక పండ్ల తోటలకు నీటికొరత ఏర్పడడంతో బెట్టకు వస్తున్నాయి.

మూడెకరాల వరి ఎండుతోంది



నాకున్న ఎకరంన్నరతో పాటు మరో ఎకరంన్నర కౌలుకు తీసుకొని వరి సాగుచేశా. పాత బోరు బావిలో 150 అడుగుల్లో నీళ్లుండి సరిపోయేవి. ఈ మధ్య నీళ్ల అందకపోవడంతో మరో రెండు బోర్లు 250 అడుగులు వేసినా, నీరు పడలేదు. దీంతో సగానికి పైగా పైరు ఎండిపోతోంటే, పశువులను మేపుతున్నాం. సగం పైరుకు వచ్చిపోయే నీటితో తడులు అందిస్తున్నాం. చివరికి ఎంత నష్టమొస్తుందో చూడాలి. ఈ సీజన్‌లో రైతులు నష్టపోతున్నందున ప్రభుత్వం ఆదుకోవాలి.

పెరిక భిక్షం, రైతు, కొత్తపల్లి, నల్లగొండ

15 బోర్లు వేసినా చుక్కనీరు పడలేదు



నాకు ఆరెకరాల నిమ్మ తోట, నాలుగెకరాల వరి పొలం ఉంది. పాతబోర్లన్నీ నీళ్లలేక ఎండిపోతుండడంతో, సంక్రాంతి నుంచి ఇప్పటివరకు 15 బోర్లు వేయించాం. 300 అడుగుల నుంచి 700 అడుగుల వరకు బోరు వేసినా నీటి చుక్క లేదు. కొత్త బోర్లు వేయించేందుకు రూ.7లక్షల ఖర్చు వచ్చింది. నీరు సరిపోక వరిపొలం ఎండింది. కాతదశలో ఉన్న నిమ్మచెట్లకు కూడా నీళ్ల సరిపోవడం లేదు. ఎండిపోతుందేమోననే భయం వేస్తోంది. నిమ్మతోట ఎండితే ఎకరాకు రూ.1లక్ష వరకు నష్టం వస్తుంది.

ఉయ్యాల లింగయ్య, రైతు, తిప్పర్తి

అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు

- జిల్లా వ్యవసాయధికారి కె.అనురాధ



ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేస్తున్న అనురాధ

అడ్డగూడూరు, మార్చి 7: ఎరువులు, విత్తనాల కొరత సృష్టించినా, అధిక ధరలకు ఎరువులు విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటానని జిల్లా వ్యవసాయధికారి కె.అనురాధ హెచ్చరించారు. గురువారం మండల కేంద్రంతోపాటు, చౌళ్లరామారంలో ఎరువుల దుకాణాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ షాపు యజమానులు ఎరువులను ఈపాస్ మిషన్ ద్వారానే విక్రయాలు చేపట్టాలన్నారు. నిబంధనలు పాటించి నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు విక్రయించాలన్నారు. కొనుగోలు చేసిన రైతులు తప్పనిసరిగా రశీదులు తీసుకోవాలన్నారు. అనంతరం మండలంలోని చిన్నపడిశాలలో పంటలను పరిశీలించారు. కార్యక్రమంలో మండల వ్యవసాధికారి బి.అరుణకుమారి, చౌళ్లరామారం ఏఈవో శ్వేత, రైతులు పాల్గొన్నారు.

చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు



శ్రీరాములుకు వినతిపత్రాన్ని అందజేస్తున్న చేనేత కార్మికులు

భూదాన్‌పోచంపల్లి, మార్చి 7: చేనేత కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు అన్నారు. గురువారం భూదాన్‌పోచంపల్లిలో సీపీఐ మండల కౌన్సిల్ సమాశంలో మాట్లాడారు. జిల్లాలోనే అత్యధికంగా చేనేత కార్మికులు ఇక్కత్ పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్నారని, వారికి ఆర్థికంగా చేయూతనందించాలన్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు మంజూరు చేసిన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ (ఐఐహెచ్‌టీ)ని భూదాన్‌పోచంపల్లిలో నెలకొల్పాలని కోరారు. అంతకుముందు పలు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాల్సిందిగా శ్రీరాములకు వినతిపత్రం అందజేశారు. సమావేశంలో పబ్బు యాదయ్య, నాగభూషణ్, నర్సింహ, మిర్యాల కృష్ణమూర్తి, గణేష్, రాములు పాల్గొన్నారు.

మాధవరెడ్డికి ఘన నివాళి 8



దివంగత హోంమంత్రి ఎలిమినేటి మాధవరెడ్డికి జిల్లావ్యాప్తంగా నివాళి అర్పించారు. ఆయన వర్ధంతి సందర్భంగా బీబీనగర్ పరిధిలోని మాధవరెడ్డి ఘాట్ వద్ద సతీమణి ఉమా మాధవరెడ్డి, కుమారుడు సందీప్‌రెడ్డి శ్రద్ధాంజలి ఘటించారు.

15 నుంచి ఒక్కపూట తరగతులు



భువనగిరి అర్బన్, మార్చి 7: ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ పాఠశాలల విద్యార్థులకు ఈ నెల 15వ తేదీ నుంచి ఒక్కపూట తరగతులు ప్రారంభించనున్నట్లు డీఈవో కే.నారాయణరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు ఏప్రిల్ 4వ తేదీ వరకు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 వరకు ఒంటిపూట బడులు నిర్వహించాలని పాఠశాలల ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. మధ్యాహ్నం 12.30 గంటలకు విద్యార్థులకు భోజనం అందజేయాలన్నారు. పదో తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు యాథావిధిగా ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, పరీక్ష కేంద్రం ఉన్న పాఠశాలల్లో ఒంటి గంట నుంచి సాయత్రం 5 గంటలకు వరకు నిర్వహించాలన్నారు.

మహాశివరాత్రి శుభాకాంక్షలతో
నేడే బ్రహ్మాండమైన విడుదల



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.15,6.00,9.15

లక్ష్మీకళ - మూసాపేట్ 11.30,2.45,6.25,9.30 | ASIAN తారకరామ - కాచిగూడ 11.15,2.15

అర్జున్ 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
భ్రమరాంబ 70 - కూకట్‌పల్లి 11.30,2.45,6.30,9.45
అలంకార్(ప్రతాప్) - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00
సాయిరంగ ఎ/సి - మియాపూర్ 11.00,2.15,6.00,9.15
ASIAN ముకుంద్ - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
వైజయంతి ఎ/సి - నాచారం 11.00,2.00,6.00,9.00
SV సినీస్క్వేర్ ఎ/సి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00

ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 9.35,1.00,1.30,4.20,7.15,10.20
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 10.30,1.40,4.50,8.00,11.10
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.20,1.25,4.40,7.40,7.25,10.25
మంత్రామాల్ - అత్తాపూర్ 10.30,1.40,4.50,8.00,11.10
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 9.15,12.00,2.45,8.15,11.00
సుధా - శాలిబండ 10.30,1.40,4.50,8.00,11.10
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 10.30,1.30,4.30,7.40,10.40
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 10.30,1.40,4.50,8.00,11.10
ఎం.పి మాల్ - కాచిగూడ 10.15,1.40,7.40,10.40
సినీ ప్లానెట్ - కొంపల్లి 10.40,1.40,4.30,7.40,10.30
జిఎస్ఎమ్ - మదీనగూడ 10.30,1.25,4.30,7.40,10.40
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.40,1.45,4.45,7.40,10.30
నెక్లెస్ సత్య - కవాడిగూడ 10.30,1.40,4.40,7.40,10.50
ఏషియన్ రాధిక - కాప్రా 10.40,1.30,4.30,7.40,10.30
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.30,1.40,4.40,7.40,10.50
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.40,1.40,4.45,7.30,10.30
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.30,1.30,4.40,7.45,10.50
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.50,1.45,4.45,7.40,10.30
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.10,1.15,1.45,4.20,7.25,10.30,11.00
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.15,9.15
ఆర్.కె. - బంజారాహిల్స్ 11.00,2.00,8.05,11.00
షా షహెన్‌షా - చింతల్ 11.15,6.15,9.15
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.30,1.25,4.30,7.35,10.40
జె.పి.సినిమాస్ - చందానగర్ 10.50,1.45,4.45,7.40,10.30
గలేరియా - పంజాగుట్ట 10.15,1.05,4.10,7.15,10.20
ఏషియన్ సినిమార్ట్ - ఆర్.సి.పురం 10.50,1.45,4.45,7.40,10.30
ఐకాన్ - హైటెక్‌సిటీ 10.30,1.35,4.40,7.45,10.50
మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 10.15,1.20,4.30,7.40,10.50
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 10.30,1.25,4.30,7.35,10.40
మిరాజ్ సినిమాస్ - బాలానగర్ 10.15,1.20,4.30,7.40,10.50
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 10.30,1.25,4.30,7.35,10.40
మిరాజ్ సినిమాస్ - చందానగర్ 10.15,1.20,4.30,7.40,10.50
ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి 10.30,1.35,4.40,7.45,10.50
లక్ష్మీనరసింహ - మియాపూర్ 10.40,1.50,8.00,11.00
అత్రియమ్ - గచ్చిబౌలి 10.30,1.35,4.40,7.45,10.50
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.40,1.50,8.00,11.00
ఎస్2 నోము - మల్లాపూర్ 10.30,1.35,4.40,7.45,10.50
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.20,1.15,4.40,7.45,10.45
మూవీటైమ్ - అమీర్‌పేట 11.00,4.30,7.00,10.00
టివోలి - సికింద్రాబాద్ 11.00,4.40,10.40
ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 9.30,12.00,5.30,8.00,10.55
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 11.00,1.40,7.30
స్కైమాల్ - సనత్‌నగర్ 10.15,1.00,7.00
మూవీమ్యాక్స్ - మౌలాలి 9.30,12.30,3.30,6.30,9.30
మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.30,1.40,4.50,8.00,11.10

ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.30
వెంకటరమణ పద్మావతి - కాచిగూడ 6.30,9.30
రామకృష్ణ 70ఎంఎం ఎ/సి - అబిడ్స్ 11.30,2.30,6.00,9.15
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30
ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
తాక్సూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.00,6.00,9.00
సుష్మ 70 ఎ/సి - వనస్థలిపురం 11.00,2.00,6.00,9.00
భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
SVC శివశక్తి 70 ఎంఎం - కాప్రా 11.00,2.00,6.00,9.00
శ్రీదేవి 70 - చిలకలగూడ 11.00,2.30,6.00,9.30
శ్రీ సాయిరాం 70 - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00
జ్యోతి 70 ఎ/సి - ఆర్‌సిపురం 11.00,2.00,6.00,9.00
మహాలక్ష్మి 70 - కొత్తపేట 11.00,2.00,6.00,9.00
SVC లక్ష్మి - కర్మన్‌ఘాట్ 6.15,9.30
శ్రీ కృష్ణ 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.15,6.00,9.15
BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.15,6.00,9.15
విజేత 70 ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00
సూపర్ 70 ఎ/సి - బాలాపూర్ 11.15,2.15,6.15,9.15
సంతోష్ 70 ఎ/సి - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
శ్రీ సాయిపూజా 70 ఎ/సి - సూరారం 11.00,2.00,6.00,9.00
శ్రీ ప్రేమ 70 ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
స్వప్న 70ఎంఎం - కాటేదాన్ 11.15,6.15,9.00
శ్రీరమణ 70ఎంఎం - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00
శ్రీకృష్ణ 70ఎంఎం - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
శివరంజని 70ఎంఎం - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00
లక్ష్మి క.మం 70 ఎ/సి - అల్వాల్ 11.00,2.00,6.00,9.00
గణేష్ 70 ఎ/సి - శంషాబాద్ 11.15,2.15,6.00,9.00
వెంకటసాయి ఎ/సి - కీసర 11.00,2.00,6.00,9.00
వెంకటేశ్వర 70 - గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00

వరంగల్: జెమిని 70 - వరంగల్, వెంకట్రామ - వరంగల్, ఎస్2 - వరంగల్, శ్రీదేవి - హన్మకొండ, అశోక - హన్మకొండ, ముకుంద్ - మహబూబాబాద్ …
జగదాంబ - వెంకటాపురం, లక్ష్మి 70ఎంఎం - కల్లూరు
కరీంనగర్: మమత - కరీంనగర్, ప్రతిమ - కరీంనగర్, శ్రీనివాస - కరీంనగర్, ఊర్వశి 70 - గోదావరిఖని …
శ్రీనివాస - మహబూబ్‌నగర్, సాయిబాబా - షాద్‌నగర్, వెంకటేశ్వర - వనపర్తి, మల్టీప్లెక్స్ 70 - గద్వాల్, మనోహర్ - నారాయణపేట, సత్యలక్ష్మి 70 - అచ్చంపేట, రఘు ఎ/సి - నాగర్‌కర్నూల్ …
లక్ష్మి - యాదగిరిగుట్ట, తార సినిమా - మోత్కూర్
ఆదిలాబాద్: నటరాజ్ - ఆదిలాబాద్, జెమిని - మంచిర్యాల, శ్రీనివాస 70 - మంచిర్యాల, నారాయణ - నిర్మల్ …
ఖమ్మం … **మెదక్** … **నల్గొండ** … **నిజామాబాద్** … **రంగారెడ్డి** … **రాయచూర్** … **మహబూబ్‌నగర్** …

GLOBAL CINEMAS LLP

మహాశివరాత్రి శుభాకాంక్షలతో
ఈనెల 15న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70 ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి	Cinepolis సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	ASIAN ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్	MOVIETIME స్కైమాల్ - సనత్‌నగర్
AMB ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	PVR అత్రియమ్ - గచ్చిబౌలి	Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్	ASIAN ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి	TIVOLI టివోలి - సికింద్రాబాద్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	PVR ఎస్2 నోము - మల్లాపూర్	Cinepolis సుధా - శాలిబండ	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	Cinepolis డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	మిరాజ్ సినిమాస్ - బాలానగర్	ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
PVR ఆర్.కె. - బంజారాహిల్స్	INOX ఎం.పి మాల్ - కాచిగూడ	ASIAN ఏషియన్ సత్యం - అమీర్‌పేట్	మిరాజ్ సినిమాస్ - చందానగర్	ASIAN షా షహెన్‌షా - చింతల్
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	INOX జిఎస్ఎమ్ - మదీనగూడ	ఏషియన్ సినిమార్ట్ - ఆర్.సి.పురం	లక్ష్మీనరసింహ - మియాపూర్	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
PVR గలేరియా - పంజాగుట్ట	INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ	సినీ ప్లానెట్ - కొంపల్లి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి	మూవీమ్యాక్స్ - మౌలాలి
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ	INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	ASIAN ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి	JP జె.పి.సినిమాస్ - చందానగర్
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	Cinepolis మంజీరామాల్ - కూకట్‌పల్లి	ASIAN ఏషియన్ రాధిక - కాప్రా	MOVIETIME మూవీటైమ్ - అమీర్‌పేట	మరియు
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్			MOVIETIME ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి	మీ అభిమాన థియేటర్లలో

BHUVANESHWARI PICTURES

మహాశివరాత్రి శుభాకాంక్షలతో
రేపే బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ 11.00,2.00
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.00am
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.45am
ASIAN cine ఏషియన్ సినిమార్ట్ - ఆర్.సి.పురం 11.00am
ASIAN ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 11.00am
GPR జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.45am
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 11.30am

కరీంనగర్ 70 - … | శ్రీనివాస 70 - నర్సాపూర్ | భవాని 70 - కొత్తకోట | రంగ 70 - వనపర్తి | భువనేశ్వరి 70 - ఐజ …

మహాశివరాత్రి శుభాకాంక్షలతో
నేడే బ్రహ్మాండమైన విడుదల



సప్తగిరి 70ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00,6.00,9.00

ఎ.ఎం.బి.సినిమాస్ - గచ్చిబౌలి 10.30am	మంజీరామాల్ - కూకట్‌పల్లి 12.00pm
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 4.15pm	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 1.50pm
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 4.45pm	మంత్రామాల్ - అత్తాపూర్ 1.45pm
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 1.25pm	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 2.50pm
గలేరియా - పంజాగుట్ట 4.35pm	ఏషియన్ సినిమార్ట్ - ఆర్.సి.పురం 1.15pm
పివిఆర్ - ఎర్రమంజిల్ 7.50pm	సినీ ప్లానెట్ - కొంపల్లి 1.15pm
పివిఆర్ - ముసారాంబాగ్ 7.50pm	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 7.30pm
అత్రియమ్ - గచ్చిబౌలి 11.00am	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 1.15pm
ఎస్2 నోము - మల్లాపూర్ 1.15pm	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.30pm
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 1.20pm	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.15pm
ఎం.పి మాల్ - కాచిగూడ 1.00pm	సినిమాస్ - బాలానగర్ 7.30pm
జిఎస్ఎమ్ - మదీనగూడ 4.30pm	సినిమాస్ - చందానగర్ 1.15pm
నెక్లెస్ సత్య - కవాడిగూడ 11.00am	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 2.30pm
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 4.45pm	జె.పి.సినిమాస్ - చందానగర్ 4.45pm

PVR ఎస్2 - వరంగల్ | శ్రీదేవి - హన్మకొండ | శ్రీనివాస - కరీంనగర్ | గీతా - నిజామాబాద్ | PVR వేణుమాల్ - నిజామాబాద్ | PVR సినిమాస్ - ఆర్మూర్ | తిరుమల - మహబూబ్‌నగర్ | తిరుమల 70 - సూర్యాపేట్

మహాశివరాత్రి శుభాకాంక్షలతో
నేడే బ్రహ్మాండమైన విడుదల



PRASADS ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 9.20am
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.30pm
PVR సినిమాస్ - ముసారాంబాగ్ 10.55am
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 1.45pm
INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 5.00pm
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 2.10pm
ASIAN ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 11.00am
JP జె.పి.సినిమాస్ - చందానగర్ 7.30pm

PVR ఎస్2 70 - వరంగల్	గీతా - నిజామాబాద్	భువనేశ్వరి 70 - ఐజా
ASIAN శ్రీదేవి - హన్మకొండ	PVR వేణుమాల్ - నిజామాబాద్	శ్రీనివాస 70 - నర్సాపూర్
శ్రీనివాస - కరీంనగర్	PVR సినిమాస్ - ఆర్మూర్	నేషనల్ ఎ/సి - కల్వకుర్తి
తిరందాజ్ 70 - కరీంనగర్	తిరుమల - మహబూబ్‌నగర్ / శ్రీనివాస 70 - జగిత్యాల	అలంకార్ 70 - సూర్యాపేట్

SUCHIN CINEMAS 9030161717

మహాశివరాత్రి శుభాకాంక్షలతో
నేడే బ్రహ్మాండమైన విడుదల



PVR ఫోరంమాల్ - కూకట్‌పల్లి 10.55am
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.45am
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.35am
PVR సినిమాస్ - మూసారాంబాగ్ 10.35am
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 11.00am
INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 11.30am
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 5.00pm

లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ | మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	ఎం.పి మాల్ - కాచిగూడ	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	మంజీరామాల్ - కూకట్‌పల్లి	సినిమాస్ - బాలానగర్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	సినిమాస్ - చందానగర్
ఆర్.కె. - బంజారాహిల్స్	మంత్రామాల్ - అత్తాపూర్	లక్ష్మీనరసింహ - మియాపూర్
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	సుధా - శాలిబండ	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
గలేరియా - పంజాగుట్ట	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ఐకాన్ - హైటెక్‌సిటీ	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్	మూవీటైమ్ - అమీర్‌పేట
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	ఏషియన్ సినిమార్ట్ - ఆర్.సి.పురం	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	సినీ ప్లానెట్ - కొంపల్లి	స్కైమాల్ - సనత్‌నగర్
ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	టివోలి - సికింద్రాబాద్
అత్రియమ్ - గచ్చిబౌలి	ఏషియన్ రాధిక - కాప్రా	మూవీమ్యాక్స్ - మౌలాలి
ఎస్2 నోము - మల్లాపూర్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్	జె.పి.సినిమాస్ - చందానగర్

PVR ఎస్2 - వరంగల్ | శ్రీదేవి - హన్మకొండ | శ్రీనివాస - కరీంనగర్ | గీతా - నిజామాబాద్ | PVR వేణుమాల్ - నిజామాబాద్ | PVR సినిమాస్ - ఆర్మూర్ | తిరుమల 70ఎంఎం - మహబూబ్‌నగర్

B M CREATIONS RELEASE

మహాశివరాత్రి శుభాకాంక్షలతో
ఈనెల 15న బ్రహ్మాండమైన విడుదల



ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	నెక్లెస్ సత్య - కవాడిగూడ	సినిమాస్ - చందానగర్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	లక్ష్మీనరసింహ - మియాపూర్
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	మంజీరామాల్ - కూకట్‌పల్లి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ఆర్.కె. - బంజారాహిల్స్	మంత్రామాల్ - అత్తాపూర్	మూవీటైమ్ - అమీర్‌పేట
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	సుధా - శాలిబండ	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
గలేరియా - పంజాగుట్ట	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	స్కైమాల్ - సనత్‌నగర్
ఐకాన్ - హైటెక్‌సిటీ	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్	టివోలి - సికింద్రాబాద్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	ఏషియన్ సినిమార్ట్ - ఆర్.సి.పురం	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	సినీ ప్లానెట్ - కొంపల్లి	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	షా షహెన్‌షా - చింతల్
అత్రియమ్ - గచ్చిబౌలి	ఏషియన్ రాధిక - కాప్రా	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
ఎస్2 నోము - మల్లాపూర్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్	మూవీమ్యాక్స్ - మౌలాలి
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి	జె.పి.సినిమాస్ - చందానగర్
ఎం.పి మాల్ - కాచిగూడ	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్	మరియు
జిఎస్ఎమ్ - మదీనగూడ	సినిమాస్ - బాలానగర్	మీ అభిమాన థియేటర్లలో

SRI LAKSHMI PICTURES 9885291789

మహాశివరాత్రి శుభాకాంక్షలతో
నేడే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00am
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

PVR ఫోరంమాల్ - కూకట్‌పల్లి 10.15am	cine ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.40am
PVR సినిమాస్ - ఎర్రమంజిల్ 10.35am	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 4.30pm
INOX జిఎస్ఎమ్ - మదీనాగూడ 10.55am	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 11.30am
INOX నెక్లెస్ సత్య - కావాడిగూడ 10.25am	JP జె.పి.సినిమాస్ - చందానగర్ 1.40pm

ఆర్తి 70ఎంఎం ఎ/సి - సంఘీనగర్ 11.00,2.00,6.00,9.00
శ్రీనివాస టాకీస్ - నర్సాపూర్ 11.00,2.00,6.00,9.00

విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ | మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట

PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	PVR ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి	మంజీరామాల్ - కూకట్‌పల్లి
PVR ఆర్.కె. - బంజారాహిల్స్	PVR అత్రియమ్ - గచ్చిబౌలి	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	PVR ఎస్2 నోము - మల్లాపూర్	మంత్రామాల్ - అత్తాపూర్
PVR గలేరియా - పంజాగుట్ట	INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ	INOX ఎం.పి మాల్ - కాచిగూడ	సినీ ప్లానెట్ - కొంపల్లి
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్

SRI LAKSHMI GAYATRI FILMS 9391176659

మహాశివరాత్రి శుభాకాంక్షలతో
నేడే బ్రహ్మాండమైన విడుదల



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00.2.15.6.00.9.15

మల్లికార్జున 70ఎంఎం - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
మెగా 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.00,2.15,6.00,9.15
వెంకటరమణపద్మావతి 70 ఎ/సి - కాచిగూడ 11.15,2.30
లక్ష్మీకళ సినీప్రైడ - మూసాపేట్ 11.15,2.15,6.15,9.00
టివోలి 70ఎంఎం - సికింద్రాబాద్ 10.50,1.45,7.45
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.15,4.30,10.40
సినిమాస్ - చందానగర్ 10.00,7.15,10.30
తాక్షూరి 70 - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.00,6.00,9.00

విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 1.45pm | స్వప్న ఎ/సి - కాటేదాన్ 2.15pm

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.45,2.30,8.20,11.00
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.05,1.15,4.05,7.15,10.30
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.15,4.55,7.55,11.00
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.00,1.15,4.30,7.45,11.00
ఆర్.కె. - బంజారాహిల్స్ 10.15,4.30,7.45
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.00,1.25,7.40,10.55
గలేరియా - పంజాగుట్ట 10.05,1.20,7.35,10.50
ఐకాన్ - హైటెక్‌సిటీ 9.50,1.05,7.45,11.00
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 10.10,4.25,7.40,10.55
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 10.25,1.40,7.45,11.00
ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి 10.10,4.50,11.05
అత్రియమ్ - గచ్చిబౌలి 10.00,7.45,11.00
ఎస్2 నోము - మల్లాపూర్ 10.00,4.15,10.30
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 10.10,4.20,7.35,10.50
ఎం.పి మాల్ - కాచిగూడ 10.20,4.30,7.40,10.40
జిఎస్ఎమ్ - మదీనగూడ 10.00,1.20,7.40,10.40
నెక్లెస్ సత్య - కవాడిగూడ 10.10,4.10,7.30,10.40
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.10,4.00,7.15,10.30
మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.15,4.20,7.45,11.00
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 10.00,1.15,7.50,11.05
మంత్రామాల్ - అత్తాపూర్ 10.00,1.15,7.45,11.00
సుధా - శాలిబండ 10.00,1.40,4.25,10.50
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 10.00,1.15,7.45,11.00
ఏషియన్ సత్యం - అమీర్‌పేట 10.15,1.10,7.30,10.30
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.55,1.35,7.30,10.30
సినీ ప్లానెట్ - కొంపల్లి 10.30,4.30,10.10
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.30,1.15,4.20,7.35,10.30
ఏషియన్ రాధిక - కాప్రా 1.30,7.30
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.45,4.30,7.35
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.30,1.30,4.15,7.30
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 10.00,4.15,10.30
సినిమాస్ - బాలానగర్ 10.00,4.15,10.30
లక్ష్మీనరసింహ - మియాపూర్ 10.15,4.30,7.40
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 1.15,10.15
మూవీటైమ్ - అమీర్‌పేట 1.00,5.00,7.00
ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 10.30,4.15,7.15,10.15
స్కైమాల్ - సనత్‌నగర్ 10.30,4.00,9.30
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 2.15,9.15
షా షహెన్‌షా - చింతల్ 2.15pm
మూవీమ్యాక్స్ - మౌలాలి 10.30,1.30,4.30,7.30,10.30
జె.పి.సినిమాస్ - చందానగర్ 10.50,1.30,7.30,10.20

జెమిని కాంప్లెక్స్ - వరంగల్	శ్రీనివాస - కరీంనగర్	జెమిని - మంచిర్యాల	శ్రీనివాస - గోదావరిఖని
ఎస్2 - వరంగల్	ప్రతిమ - కరీంనగర్	సినిమాస్ - గద్వాల్	బాలాజీ - జగిత్యాల
తిరుమల - ఖమ్మం	తిరుమల - మహబూబ్‌నగర్	సినిమాస్ - ఆర్మూర్	కృష్ణ క.మం - జనగాం
దేవి - నిజామాబాద్	వెంకటేశ్వర ఎ/సి - నల్గొండ	… మల్టీప్లెక్స్ - మిర్యాలగూడ	పరమేశ్వర ఎ/సి - షాద్‌నగర్
గీతా - నిజామాబాద్	శ్రీదేవి - హన్మకొండ	తిరుమల - సూర్యాపేట్	మిరాజ్ - రాయచూర్
వేణు మాల్ - నిజామాబాద్		విష్ణురాం సినిమాస్ - కోదాడ	

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురి మృతి

సూర్యాపేటక్రైం, నార్కట్‌పల్లి, చిలుకూరు, మార్చి 7: ఉమ్మడి నల్లగొండ జిల్లాలో గురువారం జరిగిన వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురు మృతిచెందారు. సూర్యాపేట జిల్లాకేంద్రంలో బస్సు కిందపడి ఒకరు, చిలుకూరులో లారీ ఢీకొని ఒకరు, నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి శివారులో యూటర్న్ తీసుకుంటుండగా కారు ఢీకొని మరొకరు మృతిచెందారు. సూర్యాపేట జిల్లా నడిగూడెం మండలం వల్లాపురం గ్రామానికి చెందిన కొమ్ము ఆనందరావు (63) కూలీ పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. మునగాలలో పని నిమిత్తం అక్కడికి వెళ్లేందుకు ఉదయం ఇంటి నుంచి సూర్యాపేటకు చేరుకున్నాడు. మునగాల వెళ్లేందుకు సూర్యాపేట కొత్తబస్టాండ్‌లో కోదాడ వైపు వెళ్లే ఆర్టీసీ బస్సు ఎక్కుతుండగా, ఆ సమయంలో ఆనందరావు బస్సు పూర్తిగా ఎక్కక ముందే డ్రైవర్ బస్సును కదిలించాడు. ఆనందరావు కిందపడిపోగా అతడిపై నుంచి బస్సు వెళ్లింది. దీంతో తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడికి భార్య, కుమారులు, కుమార్తె ఉన్నారు. ఆనందరావు కుమారుడు కోటయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్ తెలిపారు.

లారీ ఢీకొని దుస్తుల వ్యాపారి

ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని ఈటా జిల్లా రాజపురం గ్రామానికి చెందిన ధర్మేందర్ (22) దుస్తుల వ్యాపారం చేస్తూ జీవిస్తున్నాడు. గురువారం రాత్రి హుజూర్‌నగర్ నుంచి మోటార్ సైకిల్‌పై కోదాడకు వస్తుండగా, చిలుకూరు మండల కేంద్రంలోని హెచ్‌పీ పెట్రోల్ బంక్ వద్ద వెనుక వస్తున్న లారీ మోటార్ సైకిల్‌ను వెనుక నుండి ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతిచెందాడు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ రాంబాబు తెలిపారు.

యూటర్న్ తీసుకుంటుండగా..

నల్లగొండ జిల్లా చిట్యాల మండలం ఉరుమడ్లకు చెందిన ఐతరాజు ముత్తిలింగం(75) టీవీఎస్ మోపెడ్‌పై నార్కట్‌పల్లి శివారులోని పీర్‌సాహెబ్ పూల మొక్కల పెంపకం నర్సరీకి వచ్చాడు. పని ముగించుకుని తిరిగి చిట్యాల వైపునకు వెళ్లేందుకు మోపెడ్‌పై యూటర్న్ వద్ద రోడ్డు దాటే ప్రయత్నంలో హైదరాబాద్ వైపునుంచి అతివేగంగా వచ్చిన కారు ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడి మనవడు ఐతరాజు సురేశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ ఎస్.అంతిరెడ్డి తెలిపారు.

ఆటో ట్రాలీ పల్టీ.. ఒకరికి గాయాలు

ఆలేరు రూరల్: ఆలేరు- వరంగల్ జాతీయ రహదారిపై గురువారం సాయంత్రం జరిగిన జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్రగాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలానికి చెందిన బి. నాగరాజు తన ట్రాలీ ఆటోలో హైదరాబాద్ నుంచి ఉల్లిగడ్డ లోడ్‌తో వరంగల్ వైపు వెళ్తున్నారు. ఆలేరు మండలం కందిగడ స్టేజీ సమీపంలోకి రాగానే వెళ్తున్న ట్రాలీ ఆటోను ఆదే వైపు వెళ్తున్న మారుతీ ఓమిని వ్యాన్ ఢీ కొట్టడంతో ఆటో పల్టీ కొట్టింది. ఈ ప్రమాదంలో నాగరాజు తీవ్రం గాయపడ్డాడు. క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం జనగామలోని ఏరియా ఆస్పత్రికి తరలించారు. వ్యాన్‌లో ఉన్న మరో ఇద్దరికి కూడా స్వల్ప గాయాలయ్యాయి. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు పక్కన స్తంభాన్ని ఢీకొని..

నాగార్జునసాగర్: అతివేగంగా వచ్చి ద్విచక్రవాహనం రోడ్డు పక్కనే ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టడంతో యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన నాగార్జునసాగర్ పైలాన్ కాలనీలో గురువారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... విగ్నేశ్వర్(30) తన ద్విచక్రవాహనం పై ఇంటికి వెళ్తున్న సందర్భంలో పైలాన్‌కాలనీలో రోడ్డు పక్కనే ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీ కొట్టాడు. దీంతో యువకుడి తలకు బలమైన గాయాలయ్యాయి. ద్విచక్రవాహనం పూర్తిగా ధ్వంసమైంది. క్షతగాత్రుడిని స్థానికులు స్థానిక కమలా నెహ్రూ ఆస్పతికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం నల్లగొండ ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి తరలించారు.

హర హర.. శంభోశంకర

నేడు మహాశివరాత్రి వేడుకలు ● ఉత్సవాలకు ముస్తాబైన శైవ క్షేత్రాలు



విద్యుద్దీపాల వెలుగుల్లో నల్లగొండ సమీపంలోని పానగల్ ఛాయాసోమేశ్వరాలయం

(ఆంధ్రజ్యోతి న్యూస్ నెట్‌వర్క్) మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శివాలయాలు ఉత్సవశోభ సంతరించుకున్నాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పలుచోట్ల ఇప్పటికే ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఆలయాలను విద్యుత్ దీపాలతో ముస్తాబుచేశారు. నల్లగొండ జిల్లాలోని పురాతనమైన పానగల్లు పచ్చల సోమేశ్వరాలయం, ఛాయాసోమేశ్వరాలయం, సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్ మండలం నాగులపహాడ్‌లోని త్రికూటేశ్వరాలయం, చారిత్రక కళాసంపదకు సజీవ సాక్ష్యాలుగా నిలుస్తున్నాయి. దామరచర్ల మండలం వాడపల్లిలోని మీనాక్షి అగస్త్యేశ్వరస్వామి, శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయాలను భక్తులు అధికసంఖ్యలో దర్శించుకుని మొక్కులు తీర్చుకుంటారు. దక్షిణకాశిగా పిలిచే మేళ్లచెర్వులోని శివాలయం, నేరేడుచర్ల మండలంలోని సోమప్ప దేవాలయం, నార్కట్‌పల్లి మండలంలోని జడల రామలింగేశ్వరాలయాలు శివరాత్రి ఉత్సవాలకు ముస్తాబవుతున్నాయి. గురువారం ఆలయంలో లక్ష్మీగణపతి హోమం, రుద్రహోమం, పూర్ణాహుతి వంటి పూజలు నిర్వహించారు. 8వతేదీన పార్థివ లింగానికి ఉదయం 3.30 గంటల నుంచి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు నిర్వహిస్తారు. నల్లగొండ జిల్లాకేంద్రంలోని పచ్చల సోమేశ్వమేశ్వరస్వామి, వీటీకాలనీ కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయం, తులసీనగర్ భక్తాంజనేయ స్వామి ఆలయం, షేర్ బంగ్లాలోని సంతోషిమాతా ఆల యాల్లో శివరాత్రి సందర్భంగా అభిషేకాలు, కల్యాణం, అర్చనలు నిర్వహించనున్నారు.

● యాదాద్రిభువనగిరి జిల్లా వలిగొండ మండలం రెడ్లరేపాకలోని భవానీ శంకరస్వామి ఆలయాన్ని ముస్తాబుచేశారు. శుక్రవారం మహాస్వామికి రుద్రాభిషేకం, ధ్వజారోహణం, నిత్యహోమాలు, రాత్రి 10గంటలకు శ్రీ భవానీ శంకర స్వామి కల్యాణం నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.

● నల్లగొండ జిల్లా నిడమనూరు మండలంలోని నిడమనూరు, ముప్పారం, వెంగన్నగూడెం, తుమ్మడం, మార్లగడ్డ గ్రామాల్లోని శివాలయాలు ఉత్సవాలకు ముస్తాబయ్యాయి. శివరాత్రికి ఒకరోజు ముందుగానే కల్యాణం నిర్వహించడం ఆనవాయితీ. శుక్రవారం రుద్రాభిషేకం, మధ్యాహ్నం అన్నదానం నిర్వహిస్తారు.

● నల్లగొండ జిల్లా దేవరకొండ మండలం కమలాపూర్ వీరభద్రస్వామి దేవాలయం, దేవరకొండ పట్టణంలోని శివాలయం, నందీశ్వర ఆలయం, మార్కెండేయస్వామి దేవాలయాలను ముస్తాబుచేశారు. కమలాపూర్‌లో శివరాత్రి నుంచి శ్రీభద్రకాళి వీరభద్రస్వామి దేవాలయంలో ఈనెల 15వరకు బ్రహోత్సవాలు జరగనున్నాయి. ఈనెల 11న రథోత్సవం జరుగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

● యాదాద్రిభువనగిరి జిల్లా బీబీనగర్ మండలం మహదేవ్‌పూర్ గ్రామంలో చారిత్రక నేపథ్యం కలిగిన అక్కన్న మాదన్న ఆలయాల్లో కొలువైన వేణుగోపాలస్వామి, ఉమామహేశ్వర స్వామి ఆలయాల్లో ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తిచేశారు. మోత్కూరులోని శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయాన్ని ముస్తాబు చేశారు.

● సూర్యాపేట జిల్లా కోదాడ మండలంలోని తొగర్రాయి శ్రీభ్రమరాంబిక మల్లిఖార్జున స్వామి దేవాలయం, కాపుగల్లులోని శ్రీనాగేంద్ర స్వామి, కూచిపూడిలోని ఉమామహేశ్వర స్వామి ఆలయాలను ముస్తాబు చేశారు.

● అర్వపల్లి మండలంలోని పర్సాయపల్లి, బొల్లంపల్లి, జాజిరెడ్డిగూడెం, కొమ్మాల గ్రామాల్లో శివాలయాలను ముస్తాబు చేశారు.

● నడిగూడెం మండలం వల్లాపురం శివారు గుట్టపై బాలకోటేశ్వరస్వామి ఆలయం ఉత్సవాలకు ముస్తాబైంది.ఖమ్మం, సూర్యాపేట జిల్లాల మధ్య గల ఆలయం కావడంతో రెండు జిల్లాల జాతరగా ప్రసిద్ధి చెందింది.

● యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి, సంస్థాన్‌నారాయణపురం, వలిగొండ, మోటకొండూర్, చౌటుప్పల్ మండలాల్లోని ఆలయాలను ముస్తాబు చేశారు.

● నల్లగొండ జిల్లా అనుముల మండలం పేరూరులోని సోమేశ్వరస్వామి ఆలయాన్ని సుందరంగా ముస్తాబుచేశారు.

శివరాత్రి వేడుకలకు బస్సు సౌకర్యం



భక్తుల కోసం ఉచిత బస్సులు ప్రారంభిస్తున్న ట్రస్మా నాయకులు

నల్లగొండ కల్చరల్: మహాశివరాత్రిని పురస్కరించుకుని నల్లగొండ జిల్లా కేంద్రం శివారు పానగల్లులోని ఛాయసోమేశ్వర ఆలయంలోని ముక్కంటి దర్శనానికి హాజరయ్యే భక్తులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నట్లు ట్రస్మా జిల్లా సెక్రటరీ జీవిరావు తెలిపారు. పట్టణంలోని పాఠశాల ఆవరణలో ఉచిత బస్సుల రవాణా సౌకర్యాన్ని గురువారం జెండా ఊపి ప్రారంభించారు. పిల్లలు, వృద్ధులు, మహిళలు స్వామివారిని దర్శించుకునే విధంగా ఉచిత బస్సుల సౌకర్యం కల్పించామని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ గంట్ల అనంతరెడ్డి, పట్టణాధ్యక్షుడు ఆజీజ్, భిక్షం, రవి, పర్వతరెడ్డి, మనోహర్, లక్ష్మణ్, పద్మ, స్పందన పాల్గొన్నారు.

కొండెక్కిన పండ్లు, పూల ధరలు

భువనగిరి టౌన్: భువనగిరిలోని ఆలయాలను ముస్తాబు చేశారు. పచ్చలకట్ట సోమేశ్వరాలయాన్ని వేలాది మంది భక్తులు సందర్శించనున్న నేపథ్యంలో పూర్తిస్థాయి ఏర్పాట్లు చేశారు. భారీ కేడ్లు నిర్మించి చలువ పందిళ్ల వేశారు. పట్టణంలోని దక్షిణేశ్వర స్వామి, భవానీ రామలింగేశ్వర, కాలభైరవ, ఆజాద్ రోడ్డు, బ్రాహ్మణవాడ, శివాలయాలతో పాటు పట్టణంలోని అన్ని ఆలయాల్లో శివరాత్రి వేడుకలు నిర్వహించనున్నారు. భక్తులు ఉపవాస దీక్షలు, జాగరణ చేయనున్నారు. ఆలయాల్లో రోజంతా పూజలు, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. శివరాత్రి పురస్కరించుకొని పట్టణంలో పండ్లు, పూజా సామాగ్రి విక్రయాలు పెరిగాయి. దీంతో పండ్ల ధరలు పెరిగిపోయాయి.

‘పేట’లో ఆలయాలు ముస్తాబు



అన్నపూర్ణ సహిత విశ్వనాథస్వామి ఆలయం

సూర్యాపేటఅర్బన్: సూర్యాపేట జిల్లాకేంద్రంలోని ప్రాచీన వైభవం గల పలు దేవాలయాలు మహాశివరాత్రి వేడుకలకు ముస్తాబయ్యాయి. శ్రీరామలింగేశ్వరస్వామి దేవాలయం, శ్రీసంతోషిమాత దేవాలయం, పాత శివాలయంలు విద్యుత్‌కాంతులతో ముస్తాబయ్యాయి. విద్యుత్ వెలుగులతో దేవాలయాలను సుందరంగా ఆలంకరించారు. భక్తులు వేకువజాము నుంచి భక్తులు దేవాలయాలకు పోటెత్తనున్నారు.


ఆధ్యాత్మిక కేంద్రం పిల్లలమర్రి గ్రామం



విద్యుద్దీపాల వెలుగులో పిల్లలమర్రి దేవాలయం

సూర్యాపేటరూరల్: కాకతీయుల కళాసంపదకు సజీవ సాక్ష్యంగా పిల్లలమర్రి దేవాలయాలు నిలిచాయి. అప్పటి రాజులు అభిరుచికి తగ్గట్లు నల్లని ఏకరాతి శిల్పంతో దేవాలయాలను నిర్మించారు. నేటి నుంచి 11 వరకు జరిగే మహాశివరాత్రి వేడుకలకు ఆలయాలను ముస్తాబుచేశారు. పిల్లలమర్రి గ్రామంలో దేవాలయాల నిర్మాణానికి ఒక కథ ప్రాచుర్యంలో ఉంది. 12వ శతాబ్దంలో కాకతీయుల రాజుల ఏలుబడిలో ఆమనగల్ ప్రాంతాన్ని బేతిరెడ్డి అనే సామంత రాజు పాలించేవాడు. ఒక రోజు రాజు వేటకు వెళ్లి అడవిలో ఉన్న పెద్ద మర్రి వృక్షం కింద సేద తీరుతుండగా చెట్టు మీద రెండు రామచిలకలు కొద్దిసేపటిలో పెద్ద గాలి, వాన వచ్చి మర్రిచెట్టు కూకటివేళ్లతో కూలిపోవునని, చెట్టు కింద ఏడు కొప్పెర్ల నిధి దొరుకుతుందని సంభాషించుకుంటున్నాయి. ఆ సంభాషణ విని అర్థమైన ఎరుకలి వాడు పక్కున నవ్వాడు. ఇదంతా గమనిస్తున్న రాజు ఎరుకలి వాడిని ఎందుకు నవ్వావని ప్రశ్నించగా చెప్పబోతున్న సందర్భంలో ఈ విషయం ఎవరికీ చెప్పవద్దని ఒకవేళ చెప్పితే తల పగిలి చస్తావని శపించి రామచిలుకలు ఎగిరిపోతాయి. రాజు ఎరుకలి వాడిని గద్దించి చెప్పకపోతే తల తీస్తానని బెదిరించాడు. అప్పుడు ఎరుకలి వాడు విషయం చెప్పినా, చెప్పకపోయినా తన చావు తప్పదని గ్రహించి రాజును తనపేరు మీద గ్రామాన్ని నిర్మించాలని కోరి ఆ పక్షుల సంభాషణను వివరించాడు. వెంటనే ఆ పక్షులు చెప్పినట్లే ఆ ఎరుకలి వాడు తల పగిలి చనిపోతాడు. వెంటనే పరిస్థితి అంచనా వేసిన రాజు అక్కడ నుంచి విశ్రమిస్తాడు. గాలివానకు మర్రిచెట్టు కూలిపోయి ఏడు కొప్పెర్ల ధనం లభించడంతో దేవాలయాలు నిర్మించారనే కథ ప్రాచుర్యంలో ఉంది. ఎరుకలివాడి పేరుమీద నిర్మించిన ఎరుకవరం గ్రామం(యర్కారం) పిల్లలమర్రి గ్రామానికి ఎనిమిది కిలోమీటర్ల దూరంలో ఉంది.

ఏలేశ్వరం దేవాలయం



నాగార్జునసాగర్: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్‌లోని హిల్, పైలాన్ కాలనీల్లో ఉన్న శివాలయాలతో పాటు జలాశయం మధ్యలో ఉన్న పురాతనమైన శ్రీకాత్యాయని సమేత ఏలేశ్వర మల్లిఖార్జునస్వామి దేవాలయాన్ని కూడా ముస్తాబుచేశారు. ప్రతీఏటా మహాశివరాత్రి రోజు మాత్రమే జలాశయం మధ్యలో ఉన్న ఏలేశ్వర మల్లిఖార్జునస్వామి గుట్టపై ఉత్సవాలను నిర్వహిస్తారు. ఈ ఉత్సవాలకు తెలంగాణ పర్యాటక శాఖాధికారులు హిల్ కాలనీ నుంచి లాంచీలు నడుపుతున్నారు.

నేత్రపర్వంగా శివపార్వతుల కల్యాణోత్సవం



మాంగల్యధారణ పర్వాలు నిర్వహిస్తున్న అర్చకస్వాములు



యాగశాలలో రుద్ర హవన పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

యాదగిరిగుట్ట, మార్చి7: యాదగిరికొండపైన అనుబంధ శివాలయంలో గురువారం రాత్రి వేళ శివకల్యాణోత్సవం శైవాగమ పద్ధతిలో నేత్రపర్వంగా సాగాయి. శివాలయ మహామండపంలో పార్వతీ, పరమేశ్వరులను పట్టువస్త్రాలు, బంగారు, ముత్యాలు, వజ్రాభరణాలు, వివిధ రకాల పూలమాలలతో దివ్యమనోహరంగా అలంకరించి, ప్రత్యేక సేవలో తీర్చిదిద్దారు. అలంకార సేవ, శివపార్వతుల కల్యాణ పట్టువస్త్రాలను వేదమంత్ర పఠనాలు, మంగళవాయిద్యాలతో తిరువీధుల్లో ఊరేగించిన అర్చకులు శివాలయ బాహ్యప్రాకార మండపంలోని కల్యాణమండపంపై అధిష్ఠింపజేశారు. సకల విఘ్నాధిపతి విఘ్నేశ్వరుడికి తొలి పూజలతో అర్చకస్వాములు కల్యాణతంతు ప్రారంభించారు. దేవస్థాన అధికారులు నూతన వధూవరులైన పర్వత వర్ధినీ అమ్మవారు, రామలింగేశ్వరుడికి కల్యాణ పట్టువస్త్రాలను అందజేశారు. పరమేశ్వరుడికి యజ్ఞోపవీతధారణ పర్వాలు జరిపిన ఆచార్యులు జీలకర్రబెల్లం, కన్యాదానం తంతు నిర్వహించారు. నిర్ణయించిన సుమూహూర్తంలో పరమేష్టి మెడలో పరమేశ్వరుడు మాంగల్యధారణ గావించారు. స్వామి, అమ్మవార్ల శిరస్సులపై ముత్యాల తలంబ్రాలను అర్చక, వేద పండితులు వేదోక్త పఠనాల నడుమ అలంకరింపజేసే ఆధాత్మిక ఘట్టాలు భక్తుల జయజయ ధ్వానాల నడుమ నేత్రపర్వంగా కొనసాగాయి. శివపార్వతుల కల్యాణ పర్వాలను దేవస్థాన ఆస్థాన పురోహితులు గౌరిభట్ల సత్యనారాయణశర్మ, శివాలయ ప్రధానార్చకులు గౌరీభట్ల నరసింహరామశర్మ, అర్చకబృందం, వేదపండితులు నిర్వహించగా, ఆలయ అనువంశిక ధర్మకర్త బీ.నరసింహమూర్తి, ఈవో రామకృష్ణారావు, ఏఈవో గజవెల్లి రఘు, పర్యవేక్షకులు సురెందర్‌రెడ్డి ఉన్నారు.

యాదగిరిక్షేత్రంలో శాస్త్రోక్తంగా రుద్ర హవన పూజలు

శివరాత్రి మహోత్సవాల్లో భాగంగా యాదగిరిగుట్టపై శివాలయంలో గురువారం ఉదయం రుద్ర హవనం, రాత్రి వేళ శివపార్వతుల కల్యాణోత్సవ పర్వాలు శైవాగమ శాస్త్రరీతిలో నిర్వహించారు. శివాలయ ప్రధానాలయంలో కొలువుదీరిన పర్వత వర్ధినీ సమేత రామలింగేశ్వరుడిని, మహామండపంలోని స్ఫటికమూర్తులను ఆరాధించారు. అర్చకబృందం, వేదపండితులు శివపంచాక్షరీ జపాలు, నందీశ్వర పారాయణం, పంచసూక్త, మూలమంత్ర జప పఠనం, వేద ఇతిహాస పరాయణాలు జరిపారు. అనంతరం యాగశాలలో ఉదయం 10గంటలకు రుద్ర హవన పూజలను పూజారులు సంప్రదాయరీతిలో నిర్వహించారు. సాయంత్రం వేళ నమక, చమక, వేద ఇతిహాస పారాయణలు, సోమకుంభార్చనలు నిర్వహించారు. ఈ విశేష పర్వాలను దేవస్థాన అర్చకబృందం నిర్వహించగా, ఆలయ అనువంశిక ధర్మకర్త బి.నరసింహమూర్తి, సిబ్బంది పాల్గొన్నారు.

లక్ష్మీనృసింహుడికి ఘనంగా నిత్యారాధనలు

యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో నిత్య పూజలు ఘనంగా కొనసాగాయి. సుప్రభాతంతో స్వామిని మేల్కొలిపిన ఆచార్యులు స్వయంభువులను అభిషేకించి అర్చించారు. ప్రాకార మండపంలో హోమం, నిత్య కల్యాణోత్సవాలను ఆగమ శాస్త్రరీతిలో నిర్వహించారు. అలంకార వెండి జోడు సేవ, సహస్రనామార్చన లు నిర్వహించారు. ఆలయ ఖజానాకు వివిధ విభాగాల ద్వారా రూ.14,78,613 ఆదాయం సమకూరినట్టు దేవస్థాన అధికారులు తెలిపారు.

బియ్యపు గింజ పరిమాణంలో శివలింగం



బియ్యపు గింజ పరిమాణంలో శివలింగం

మర్రిగూడ, మార్చి 7: నల్లగొండ జిల్లా మర్రిగూడ మండలం తిరుగండ్లపల్లికి చెందిన శివశంకరాచారి 40 మిల్లీగ్రాముల బంగారంతో బియ్యపు గింజ పరిమాణంలో శివలింగాన్ని తయారు చేశాడు. నారోజు రామాచారి, వనమ్మ దంపతుల కుమారుడైన శివశంకరాచారి ఇంటర్మీడియెట్ వరకు చదివాడు. తండ్రి రామాచారి కార్పెంటర్ కాగా, కుమారుడు హైదరాబాద్‌లోని ఓ బంగారు ఆభరణాల తయారీ దుకాణంలో పనిచేసేవాడు. కరోనా సమయంలో స్వగ్రామంలో దుకాణాన్ని ఏర్పాటు చేసుకున్నాడు. గతంలో ఆరు గ్రాముల బంగారంతో డబుల్‌బెడ్‌రూం ఇంటిని, బియ్యపు గింజ పరిమాణంలో జాతీయ జెండాను తయారుచేశాడు. శివరాత్రి పండుగను పురస్కరించుకుని 40మిల్లీగ్రాముల బంగారంతో గంట సమయంలో బియ్యపు గింజ పరిమాణంలో శివలింగాన్ని తయారుచేసి కుడిచేతి గోరుపై ఉంచి ప్రదర్శించారు. శివశంకరాచారి కళానైపుణ్యాన్ని స్థానికులు అభినందించారు.

సాగర మాత ఉత్సవాలు ప్రారంభం

నాగార్జునసాగర్, మార్చి 7: మాచర్ల మండలం విజయపురి సౌత్‌లో సాగర మాత మహోత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. గోరంట్ల గురుశ్రీ గోపు జోసఫ్ ప్రారంభించారు. గోరంట్ల మహోత్సవాలను పురస్కరించుకొని సమిష్టి దివ్యబలిపూజ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పరిశుధాత్మ అయిన ఏసుక్రీస్తుకు జన్మను ప్రసాదించిన సాగర మాత(మరియమ్మ) ఆశీస్సులు ఉంటాయన్నారు. సాగర మాత మహోత్సవాల సందర్భంగా ఆలయాలను, జపమాల క్షేత్రాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. సాగరమాత విచారణ గురువుల పామిశెట్టి జోసఫ్ బాలసాగర్, గుర్రశ్రీ జోసఫ్ తంబి అన్నెంచే దివ్యబలి పూజ నిర్వహించారు. గొరంట్ల గురుశ్రీగోపు జోసప్పే జపమాల, స్తుతి ఆరాధన చేశారు. గురుశ్రీ గోపు జోసప్పే వాక్య పరిచర్య, స్వస్థతా ప్రార్థనలు నిర్వహించారు. గురుశ్రీ అల్లం చిన్న శౌరెడ్డిచే దివ్యబలిపూజ, వాక్య పరిచర్య నిర్వహించారు. అనంతరం కొవ్వత్తులతో తేరు ప్రదక్షణ, రాత్రి 8 గంటలకు సాగరమాత కళాకారుల బృందంతో సంసోను డెలీల బుర్రకథ, రాత్రి రక్తబలి బైబిల్ నాటకం ప్రదర్శించారు.

భారీగా తరలివచ్చిన భక్తులు

సాగరమాత మహోత్సవ ప్రారంభమైన గురువారం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో విజయపురి సౌత్ కళకళలాడింది. స్థానిక లాంచీ స్టేషన్ సెంటర్ నుంచి సాగరమాత దేవాలయం వరకు రోడ్డుకు ఇరువైపులా తినుబండారాల కేంద్రాలు, ఫ్యాన్సీషాపులు, ఆటబొమ్మల షాపులు వెలిసాయి. అలాగే ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఉచిత వైద్య శిబిరాలు, చలివేంద్రాలను ఏర్పాటు చేశారు.

కోతుల దాడిలో కొండెంగ మృతి

మోత్కూరు, మార్చి 7: సాధారణంగా కొండెంగను చూస్తే కోతులు భయపడి పారిపోతాయి. అందుకు భిన్నంగా కోతులు దాడి చేసి కొండెంగను చంపాయి. ఈ సంఘటన యాదాద్రిభువనగిరి జిల్లా మోత్కూరులో గురువారం వెలుగులోకి వచ్చింది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉన్న వాటర్ ప్లాంటు సమీపాన గురువారం ఉదయం కోతులు ఒక్కసారిగా కొండెంగపై దాడి చేయడంతో కొండెంగ మృతిచెందింది. చాలా సేపటి వరకు కోతులు గుంపుగా అక్కడే ఉండడంతో అక్కడికి వెళ్లేందుకు ప్రజలు భయపడ్డారు. చివరకు మునిసిపల్ సిబ్బందికి సమాచారం ఇవ్వగా వారు వచ్చి కొండెంగ కళేబరాన్ని తొలగించారు.

భూ తగాదాల్లో ఇరు వర్గాల ఘర్షణ

చింతపల్లి, మార్చి 7: భూ తగాదాల్లో ఘర్షణ కేసులో ముగ్గురిని కోర్టుకు రిమాండ్ చేశారు. కేసు వివరాలను ఎస్‌ఐ యాదయ్య గురువారం పోలీస్ స్టేషన్‌లో వివరాలు వెల్లడించారు. నల్లగొండ జిల్లా చింతపల్లి మండలంలోని కుర్మేడు గ్రామానికి చెందిన నాదిరి వెంకటేష్, అతని పాలివారైన నాదిరి జంగయ్య, నాదిరి నర్సింహ, నాదరి శ్రీకాంత్‌లకు భూతగదాలు ఉన్నాయి. ఈ నెల 4వ తేదీన తమ వ్యవసాయ పొలం వద్ద భూ తగదాలు జరగడంతో జంగయ్య, నర్సింహ, శ్రీకాంత్‌లు కలిసి వెంకటేష్‌పై ఇనుప రాడ్లు, రాళ్లతో దాడి చేయగా వెంకటేష్‌కు తీవ్ర గాయాలయ్యాయి. వెంకటేష్ తల్లి లక్ష్మమ్మ చింతపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా విచారణ చేసిన అనంతరం నాదిరి జంగయ్య, నర్సింహ, శ్రీకాంత్‌లను గురువారం అరెస్ట్ చేసి కోర్టుకు రిమాండ్ చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

ఇసుక టిప్పర్ పట్టివేత

కోదాడ రూరల్, మార్చి 7: ఆంధ్రా నుంచి కోదాడకు వస్తున్న ఇసుక టిప్పర్‌ను మండలంలోని గుడిబండ గ్రామం వద్ద పట్టుకుని సీజ్ చేసినట్లు రూరల్ ఎస్‌ఐ అనిల్‌రెడ్డి గురువారం తెలిపారు. ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలం కంచర్ల గ్రామం నుండి టిప్పర్‌లో ఇసుకను తీసుకుని గురువారం తెల్లవారుజామున కోదాడకు వస్తున్నట్లు సమాచారం అందడంతో గుడిబండ వద్ద కాపుగాసి పట్టుకున్నట్లు ఎస్‌ఐ తెలిపారు. టిప్పర్‌ను సీజ్ చేసి, డ్రైవర్ గుగులోతు సైదా, టిప్పర్ ఓనర్ ఇనుపనుర్తి సుబ్బారావులపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

ఇసుక తరలిస్తుండగా..

నేరేడుచర్ల, మార్చి 7: సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం మూసీనది నుంచి ఇసుక అక్రమంగా తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను బుధవారం అర్ధరాత్రి పోలీసులు పట్టుకున్నారు. ఎస్‌ఐ రవీందర్ తెలిపిన వివరాల ప్రకారం.. ఇసుక అక్రమ రవాణా చేస్తున్న గరిడేపల్లికి చెందిన ప్రధాని సైదులు, ఆవుల వీరయ్య, షేక్ రాజ మహ్మద్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

పది మంది బైండోవర్

మద్దిరాల, మార్చి 7: సారా విక్రయిస్తున్న పది మందిని బైండోవర్ చేసినట్లు తహసీల్దార్ అమీన్‌సింగ్ తెలిపారు. సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలంలోని మామిళ్లమడవ గ్రామానికి చెందిన పది మందిని బైండోవర్ చేసినట్లు తెలిపారు. గ్రామాల్లో సారా విక్రయిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. సారా విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

మెడికల్ షాపు సీజ్

మఠంపల్లి, మార్చి 7: కొందరు మందుల దుకాణ యాజమానులు అక్రమ సంపదనే లక్ష్యంగా యువత జీవితాలను చిత్తు చేస్తున్నారు. నిషేధిత మందుల విక్రయిస్తున్న దందా యథేచ్ఛగా సాగుతోంది. సూర్యాపేట జిల్లా మఠంపల్లిలోని మందుల దుకాణాన్ని అధికారులు గురువారం సీజ్ చేశారు. మఠంపల్లి కేంద్రంగా జరుగుతున్న మత్తు మందు దందాపై అధికారులు నిఘా పెట్టారు. స్థానికులు ఇచ్చిన సమాచారంతో మఠంపల్లి మండలంలోని ప్రధాన రహదారిలో ఉన్న దుర్గ భవాని దుకాణంపై దాడి చేయగా తనిఖీల్లో పెద్ద ఎత్తున నిషేధిత మందులు లభించాయి.

కొడింగ్ పాస్పెట్ కలిగిన మందులు, టానికులను రూ.500ల నుంచి రూ.వెయ్యి వరకు విక్రయిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ఈ దాడుల్లో నల్లగొండ జిల్లా డ్రగ్ కంట్రోల్, సూర్యాపేట జిల్లా డ్రగ్ అండ్ కంట్రోల్ బృందాలు పాల్గొన్నాయి. కొంత కాలంగా కోదాడ, హుజూర్‌నగర్‌లోని పలు మెడికల్ ఏజెన్సీల ద్వారా ఈ మందులు కొనుగోలు చేస్తూ బహిరంగంగానే వ్యాపారం సాగిస్తున్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు.

మాధవరెడ్డి ఆశయ సాధనకు కృషి

● మాజీ మంత్రి ఎలిమినేటి ఉమామాధవరెడ్డి

భువనగిరి రూరల్, మార్చి 7: దివంగత మంత్రి మాధవరెడ్డి ఆశయ సాధన కోసం ప్రతీ ఒక్కరు కృషి చేయాలని ఆయన సతీమణి, మాజీ మంత్రి ఎలిమినేటి ఉమామాధవరెడ్డి అన్నారు. మాధవరెడ్డి 24వ వర్ధంతిని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండలంలోని వడపర్తిలో గల మాధవుని ఘాట్ వద్ద నిర్వహించిన వర్ధంతి కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ హోం మంత్రిగా, పంచాయతీ రాజ్‌శాఖ మంత్రిగా కొన సాగి పార్టీలకు అతీతంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా సమగ్రాభివృద్ధికి ఎంతగానో కృషి చేశారన్నారు. ఆయన చేసిన సేవలను ఈ ప్రాంత ప్రజలు ఎప్పటికీ మరవరని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎడ్ల సత్తిరెడ్డి, ఎడ్ల రాజేందర్‌రెడ్డి, పెంట నర్సింహ, అతికం లక్ష్మీనారాయణగౌడ్, ఏవి కిరణ్, అందె శంకర్, మోడపు శ్రీను, డొప్ప వెంకటేష్, ఎక్బాల్ చౌదరి, బచ్చు వెంకటేష్, కుమార్ పాల్గొన్నారు.

చౌటుప్పల్ టౌన్/చౌటుప్పల్ రూరల్ : దివంగత పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎలిమినేటి మాధవరెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమని చౌటుప్పల్ పీఏసీఎస్ చైర్మన్ చెన్నగోని అంజయ్యగౌడ్, టీడీపీ మండల అధ్యక్షుడు ఎండి.హన్నూబాయి, సీతారామ చంద్రస్వామి దేవస్థానం చైర్మన్ బొబ్బిళ్ల మురళి అన్నారు. చౌటుప్పల్ పట్టణంలో గురువారం మాధవ రెడ్డి వర్ధంతి నిర్వహించారు. బస్ స్టేషన్ ఆవరణలోని మాధవ రెడ్డి విగ్రహానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. మాధవరెడ్డి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు ఎడ్ల మహేందర్‌రెడ్డి, ఊదరి నర్సింహ, బి.మ ల్లారెడ్డి, గుమ్మడి అంజిరెడ్డి, గోశిక రవి, చిలువేరు నర్సింహ, వహీద్, నల్ల పర్వతాలు, జి.నరహరి, ఎం.అశోక్, నల్ల గణేష్, తడక కోటేశ్వర్, ఎడ్ల రాంరెడ్డి, గోవిందాచారి, ఆకుల మధు, గోశిక పాండు పాల్గొన్నారు. చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం గ్రామంలో మాధవరెడ్డి విగ్రహానికి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం చైర్మన్ దేప శ్యామ్ సుందర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాధవ రెడ్డి అభిమాన సంఘం నాయకులు బుర్ర అయోధ్య, సాదిక్, ముత్యం, రాజిరెడ్డి, బిక్షపతి, సాయి, లింగస్వామి, మల్లేశ్‌లు పాల్గొన్నారు.

వలిగొండ: మండలంలోని సంగెం గ్రామంలో మాధవ రెడ్డి 24వ వర్ధంతిని నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు కాసుల కృష్ణ, కీసరి రాంరెడ్డి, నాయకులు యాదగిరి, చంద్రారెడ్డి, వెంకటేష్, మల్లారెడ్డి, గంగిరెడ్డి, రామ చంద్రు రంగారెడ్డి, వెంకటేష్, లింగారెడ్డి పాల్గొన్నారు.



వలిగొండ: సంగెంలో మాధవరెడ్డి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న అభిమానులు

భూదాన్‌పోచంపల్లి : మాధవరెడ్డి వర్ధంతి కార్యక్రమాన్ని గురువారం భూదాన్‌పోచంపల్లిలో ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని దేశ్‌ముఖి గ్రామంలోని ఎఎమ్మార్ విగ్రహం వద్ద, హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై కొత్తగూడెంలో భూదాన్‌పోచంపల్లి క్రాస్‌రోడ్డు వద్ద మాధవరెడ్డి కాంస్య విగ్రహానికి మాధవ రెడ్డి అభిమాన సంఘం కన్వీనర్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు ముత్యాల మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో నివాళులర్పించారు. పట్టణంలోని ఎఎమ్మార్ భవన్ వద్ద మాధవరెడ్డి విగ్రహం వద్ద ఎఎమ్మార్ ట్రస్ట్ చైర్మన్ మాజీ ఎంపీపీ కొమిరెల్లి నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో, మాధవరెడ్డి చౌరస్తాలో మాధవరెడ్డి విగ్రహం వద్ద బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాటి సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎఎమ్మార్ విజ్ఞాన్ భవన్ ట్రస్ట్ చైర్మన్, మాజీ ఎంపీపీ కొమిరెల్లి నర్సింహారెడ్డి, ఎలిమినేటి మాధవరెడ్డి యువసేన కన్వీనర్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు ముత్యాల మహిపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాటి సుధాకర్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మీ, వైస్ చైర్మన్ బాత్క లింగస్వామియాదవ్, పీఏసీఎస్ చైర్మన్ కందాడి భూపాల్‌రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ సామల మల్లారెడ్డి, నాయకులు పగిల్ల సుధాకర్‌రెడ్డి, నోముల మాధవరెడ్డి, బత్తుల మాధవిశ్రీశైలంగౌడ్, మునుకుంట్ల బాల చంద్రంగౌడ్, చేరాల చిన్న నర్సింహ, చింతకింది కిరణ్, సీత శ్రవణ్, దేశ్‌ముఖి గ్రామంలోని కార్యక్రమంలో కొమిరెల్లి నర్సింహారెడ్డి, ముత్యాల మహిపాల్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, దుర్గం స్వప్న నరేష్, దుర్గం శ్రీశైలం, రాజారాం, రాజుయాదవ్, కొత్తగూడెం వద్ద జరిగిన కార్యక్రమంలో మహిపాల్‌రెడ్డితోపాటు కొమిరెల్లి నర్సింహారెడ్డి, ఎంఎస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని రోగులకు, పేదలకు పండ్లు పంపిణీ చేశారు. భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలోని ఇంద్రియాల గ్రామంలో జరిగిన కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నోముల మాధవరెడ్డి, పెద్దిరెడ్డి యాదగిరి, వారాల యాదిరెడ్డి, ఎదునోజు రాజనారాయణ, శెట్టి శివాజీ, సురేష్ పాల్గొన్నారు.

● భూదాన్‌పోచంపల్లిలో టీడీపీ మండల కమిటీ అధ్యక్షుడు మీసాల నర్సింహ, పట్టణ అధ్యక్షుడు భైరు లక్ష్మయ్య ఆధ్వర్యంలో మాధవరెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు సుర్కంటి లక్ష్మారెడ్డి, భారత భూషణ్, గంజి కృష్ణ, వేముల వాసుదేవ్, మంత్రి రాములు పాల్గొన్నారు.



చౌటుప్పల్: మాధవరెడ్డి విగ్రహానికి నివాళులర్పిస్తున్న పీఏసీఎస్ చైర్మన్ చెన్నగోని అంజయ్య గౌడ్



భూదాన్‌పోచంపల్లిలో మాధవరెడ్డి విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

భువనగిరి అభివృద్ధిపై ప్రధాని ప్రత్యేక దృష్టి



ప్రధాని మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న జిల్లా అధ్యక్షుడు భాస్కర్

భువనగిరి టౌన్, మార్చి 7: భువనగిరి ఖిల్లాకు దేశ పర్యాటక రంగంలో సుస్థిర స్థానం కల్పిస్తున్న ఘనత ప్రధాని నరేంద్ర మోదీదేనని బిజెపి జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ అన్నారు. స్వదేశీ దర్శన్ పథకానికి ఎంపికైన భువనగిరి ఖిల్లాపై రూపాయలు రూ.69 కోట్ల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులను ప్రధాని నరేంద్రమోదీ గురువారం వర్చువల్ విధానంలో ప్రారంభించడాన్ని హర్షిస్తూ బీజేపీ ఆధ్వర్యంలో ప్రధాని చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమాల్లో బీజేపీ పట్టణ అధ్యక్షుడు రత్నపురం బలరాం, జిల్లా ప్రధాన కార్యదర్శులు యెన్నం శివకుమార్, ఊట్కూరి అశోక్‌గౌడ్, జే.శ్యాసుందర్‌రెడ్డి, యువ, ఓబీసీ మోర్చాల జిల్లా అధ్యక్షులు పట్నం కపిల్, డీఎల్ఎన్ గౌడ్, నాయకులు టి.ఉమాశంకర్రావు, నీలం రమేష్, కోళ్ల బిక్షపతి, మేడి కోటేష్, సుమిత్ర, నాగు నరేష్ పాల్గొన్నారు.

యువకుడి ఆత్మహత్య

యాదగిరిగుట్ట రూరల్, మార్చి 7: అనుమానస్పదస్థితిలో యువకుడు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానిక సీఐ రమేష్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని గౌరాయిపల్లి గ్రామానికి చెందిన ఊట్కూరి కరుణాకర్‌గౌడ్ (30) గురువారం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరివేసుకున్నాడు. గతంలో కరుణాకర్‌పై రౌడీషీటర్, పీడీయాక్టు కేసులు ఉన్నాయని, 10రోజుల క్రితం ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు అయిందని సీఐ తెలిపారు. కరుణాకర్‌కు భార్య ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు. మృతికి కారణాలు తెలియాల్సి ఉందని ఎస్ఐ తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

బీఎస్ఎన్ఎల్ ఆధ్వర్యంలో రోడ్ షో



భువనగిరిలో రోడ్‌షోలో పాల్గొన్న బీఎస్ఎన్ఎల్ సిబ్బంది

భువనగిరి టౌన్, మార్చి 7: బీఎస్ఎన్ఎల్ అందిస్తున్న సేవలపై అవగాహన కల్పించే లక్ష్యంతో ఆ శాఖ ఉద్యోగులు శుక్రవారం భువనగిరిలో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా బీఎస్ఎన్ఎల్ డీఈ గురువయ్య మాట్లాడుతూ మిగతా నెట్‌వర్క్‌లతో పోలిస్తే బీఎస్ఎన్ఎల్ ద్వారానే నాణ్యమైన సేవలు అందుతున్నాయన్నారు. భువనగిరి బీఎస్ఎన్ఎల్ కార్యాలయంలో ఆధార్ సెంటర్‌ను కూడా ఏర్పాటు చేసి సేవలందిస్తున్నట్లు తెలిపారు. దరఖాస్తు చేసిన వెంటనే ఫోన్, బ్రాడ్ బాండ్ కనెక్షన్లు ఇస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది ప్రకాశ్, నవీన్‌రాజు, గోపాల కృష్ణ, భాస్కర్, కిష్టయ్య, అంజనేయులు రాములమ్మ పాల్గొన్నారు.

విదేశీ చదువుల కోసం దరఖాస్తుల ఆహ్వానం

భువనగిరి అర్బన్, మార్చి 7: అంబేద్కర్ విదేశీ విద్యానిధి పథకం (ఏవోవీఎన్) 2023-24 విద్యా సంవత్సరానికిగాను ఎస్సీ విద్యార్థిని, విద్యార్థులకు విదేశాల్లో ఉన్నత దరఖాస్తు చేసుకోవాలని ఎస్సీ కులాల అభివృద్ధి అధికారి ఎం. జయపాల్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 31వ తేదీ గడువు అని, ఈ-పాస్ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

కొండంపేట వాసికి ఓయూ డాక్టరేట్

అడ్డగూడూరు, మార్చి 7: మండలంలోని కొండంపేట గ్రామానికి చెందిన చిప్పలపల్లి నాగరాజు ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి గురువారం డాక్టరేట్ అందుకున్నారు. నాగరాజు భూగర్భ శాస్త్రంలో ప్రొఫెసర్ జి. ప్రభాకర్ పర్యవేక్షణలో మహబూబ్‌నగర్ జిల్లా మద్దూరు మండలంలో తాగు, సాగునీటి ప్రయోజనాలు, భూగర్భ జల నాణ్యత అంశంపై పరిశోధన జరిపినందుకుగాను అతనికి ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసింది.

పబ్లిక్ ఎజెండా

public agenda

ఆలేరు రూరల్: ఆలేరులోని శివాలయం ప్రాంతంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని పలువురు భక్తులు కోరుతున్నారు. డ్రెయినేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో భక్తులు నడిచేదారి బురదమయంగా మారుతోందని పలువురు పేర్కొంటున్నారు. శివరాత్రి పండుగను దృష్టిలో ఉంచుకుని భక్తులకు ఇబ్బంది కలగకుండా మునిసిపల్ అధికారులు, సిబ్బంది పట్టించుకుంటే బాగుండేదని పలువురు పేర్కొంటున్నారు.

పశువుల సంతను పునరుద్ధరించాలి



మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్‌కు వినతిపత్రం అందిస్తున్న బీజేపీ నాయకులు

మోత్కూరు, మార్చి 7: పట్టణంలో కొవిడ్ సందర్భంగా మూతబడిన అంగడి (పశువుల సంతను)ని వెంటనే పునరుద్ధరించాలని బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో గురువారం మునిసిపల్ కమిషనర్ సి.శ్రీకాంత్‌కు వినతిపత్రం అందజేశారు. మోత్కూరులో సుమారు వంద ఏళ్లుగా నడుస్తున్న పశువుల సంతను కొవిడ్ సందర్భంగా మూసేశారన్నారు. కొవిడ్ అనంతరం పునఃప్రారంభించాల్సిన సంతను ఆదివారం కాకుండా, గురువారం అంటూ వారం మార్పు పేరుతో అనాలోచిత నిర్ణయాలతో అప్పటి మునిసిపల్ పాలక వర్గం సంతను ప్రారంభించలేదన్నారు. సంత నిర్వహణతో మునిసిపాలిటీకి రూ.లక్షల్లో ఆదాయం వచ్చేదన్నారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు పోచం సోమయ్య, నాయకులు దొంతి నర్సింహారెడ్డి, చేకూరి మల్లేశం, ఆరె శ్రీనివాస్, ఎడ్ల రాము, జినుకల దశరథ, మచ్చగిరి పాల్గొన్నారు.

రాజకీయాలకు అతీతంగా సహకరించాలి

మోత్కూరు, మార్చి 7: మోత్కూరు మునిసిపాలిటీ అభివృద్ధికి ప్రజలు, నాయకులు రాజకీయాలకతీతంగా సహకరించాలని నూతన చైర్‌పర్సన్ గుర్రం కవితలక్ష్మీ నర్సింహారెడ్డి కోరారు. రెడ్‌క్రాస్ సొసైటీ మోత్కూరు మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం ఆర్యవైశ్య భవన్‌లో ఆమెను సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడతూ రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్ సహకారంతో, కౌన్సిలర్లు, మేధావుల సలహాలు, సూచనలతో మోత్కూరును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామన్నారు. తనను సన్మానించిన వారందరికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో గజమాలతో, శాలువలు, పూలమాలలు, జ్ఞాపికలతో చైర్‌పర్సన్ కవితలక్ష్మీనర్సింహారెడ్డిని, కౌన్సిలర్లను, కోఆప్షన్ సభ్యులను రెడ్డి సంక్షేమ సంఘం, ఆర్యవైశ్య సంఘం, మోటారు మెకానిక్‌ల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. రెడ్‌క్రాస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఓ.సత్యనాథ్, మెట్టు మంగేష్, ముప్పు వెంకట్‌రెడ్డి, బుస్స రవి, ఎస్.భాస్కరాచారి ఉన్నారు.

రైతును రాజును చేయడమే కాంగ్రెస్ లక్ష్యం



ఆలేరులో షాపింగ్ కాంప్లెక్స్‌ను ప్రారంభిస్తున్న బీర్ల అయిలయ్య

ఆలేరు రూరల్, మార్చి 7: రైతును రాజును చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. గురువారం ఆలేరు వ్యవసాయ మార్కెట్ కాలనీ ఆవరణలో నూతనంగా నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతన్నల ప్రభుత్వమని రైతన్నలకు గిట్టుబాటు ధర కల్పించి, వారి సంక్షేమానికి కృషి చేశామన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీలను అమలు చేస్తామని, రైతు బంధుతో పాటు రైతు రుణమాఫీ పథకాలు రైతన్నలకు కాలానుగుణంగా అవగాహన కల్పిస్తూ, వారిని రారాజులుగా చేయాలన్నదే సీఎం రేవంత్‌రెడ్డి చేస్తున్న కృషిలో భాగమన్నారు. ఆలేరు మార్కెట్‌ను అభివృద్ధి చేస్తూ రాష్ట్రంలోనే నెంబర్ వన్ మార్కెట్‌గా చేయాలన్నదే లక్ష్యమన్నారు. అనంతరం పలువురికి షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో ఎజాజ్ శ్రీనివాస్‌రెడ్డి, దూసరి అంజయ్య, తుంగ కుమార్, కూళ్ల నర్సింహులు, మార్కెట్ సిబ్బంది ఉన్నారు.

ప్రజలకిచ్చిన హామీల అమలు :బీర్ల

రాజాపేట: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని, ఇప్పటికే నాలుగు హామీలను నెరవేర్చిందని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. గురువారం రాజాపేట మండలంలోని నెమిల, పుట్టగూడెం, నర్సాపూర్ గ్రామాల్లో సీసీ రోడ్డు పనులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పేదల సంక్షేమం కోసమే ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటీసీ గోపాల్, ఎంపీపీ బాలమణి, నాయకులు మహేందర్‌గౌడ్, సుమలత, రాంజీనాయక్, పెంటయ్య, బాల్‌రాజ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

స్వేచ్ఛ, సమానత్వం కోసం ఉద్యమించాలి



చౌటుప్పల్‌టౌన్: సమావేశంలో మాట్లాడుతున్న ఐద్వా జిల్లా ప్రధానకార్యదర్శి అనురాధ

చౌటుప్పల్ టౌన్, మార్చి 7: స్వేచ్ఛ, సమానత్వం కోసం మహిళలు ఉద్యమించాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టుపల్లి అనురాధ కోరారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం చౌటుప్పల్ పట్టణంలో ఐద్వా ఆధ్వర్యంలో మహిళా సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా అనురాధ మాట్లాడుతూ మహిళలకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, మహిళల హక్కుల రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. సదస్సులో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు అవ్వారు రామేశ్వరి, మునిసిపల్ కౌన్సిలర్ దండ హిమబిందు, ఐద్వా ప్రతినిధులు దొడ్డ అండాలు, బత్తుల వరలక్ష్మి, రాణి, లలిత, భాగ్యమ్మ, గీత , రూప, రమాదేవి, భారతమ్మ, జ్యోతి పాల్గొన్నారు.

స్వయంకృషితో ఎదగాలి

మోత్కూరు : మహిళలు స్వయం కృషితో ఎదిగి తమ కుటుంబాలను చక్కదిద్దుకోవడంతో పాటు సమాజానికి ఆదర్శంగా నిలవాలని రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్ డాక్టర్ గుర్రం లక్ష్మీనర్సింహారెడ్డి, విశ్రాంత అదనపు కలెక్టర్ రావుల మహేందర్‌రెడ్డి కోరారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం మోత్కూరులో రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో స్థానికంగా స్వయం కృషితో ఎదిగిన మహిళలను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మహిళలు తమను తాము తక్కువ చేసుకోకుండా రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాల్లో పురుషులతో సమానంగా ఎదగాలన్నారు. ప్రజా సేవలోనూ మహిళలు ముందుండాలన్నారు. మోత్కూరులో స్వయం కృషితో ఎదిగిన గగ్గెల అరుణ, బద్దం పద్మ, సూరోజు జ్యోతి, లక్ష్మీ, పెండెం భాగ్యలక్ష్మీ, మహాలక్ష్మీ, కాంబోజు జ్యోతి, చొల్లేటి కళావతి, చేపూరి సరస్వతి, చాడ మంజుల, ఎండి.సల్మానాలను సన్మానించారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ జిల్లా కోశాధికారి దేవనక అంజయ్య, డైరెక్టర్లు పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, ఎస్ఎన్‌చారి, ఎంపీడీవో పి.మనోహర్‌రెడ్డి, మునిసిపల్ వైస్‌చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు ఓ.సత్యనాథ్, మెట్టు మంగేష్, ముప్పు వెంకట్‌రెడ్డి, బుస్స రవి, బి.మధు, ఎ.అనిల్, ఎండి.అహమ్మద్, ఎల్.జయపాల్‌రెడ్డి, ఎం.సోమయ్య తదితరులు పాల్గొన్నారు.



మోత్కూరులో స్వయం కృషితో ఎదిగిన మహిళలను సన్మానిస్తున్న రెడ్‌క్రాస్ ప్రతినిధులు

సంక్షిప్తంగా..

అడ్డగూడూరు: మండలంలోని కోటమర్తి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు తోట రంగయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ఓదార్చారు. గ్రంథాలయ చైర్మన్ పాశం విష్ణువర్ధన్, మాజీ డైరక్టరు పూలపెల్లి జనార్ధన్ రెడ్డి, బీఆర్ఎస్ మోత్కూరు మండల అధ్యక్షుడు పోన్నెబోయిన రమేష్, నాయకులు బాలెంల అరవిందు ఉన్నారు.

వలిగొండ: మండలంలోని పహిల్వాన్‌పురం గ్రామానికి చెందిన బండారు రామయ్య హైదరాబాద్‌లో ఒక ప్రైవేట్ అనారోగ్యం కారణంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆయన వైద్య ఖర్చులకు గాను ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి సహకారంతో రూ.10వేల ఆర్థిక సాయాన్ని ఫౌండేషన్ సభ్యులు అందజేశారు.

అడ్డగూడూరు: మండలంలోని కంచనపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శ్యామ్, ఉపాధ్యాయులు కుమార్, స్వామి ఉన్నారు.

మోత్కూరు : మండలంలోని పాలడుగు ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. హెచ్ఎంగా మణికంఠ, ఎంఈవోగా మణికేశం, సర్పంచుగా మణికంఠం, ఎంపీడీవో రామేశ్వరి, ఎమ్మార్వోగా సాత్విక, డీఈవోగా లక్కీ, కలెక్టర్‌గా ఉమేష్ వ్యవహరించారు. మాజీ సర్పంచ్ యాదయ్య, ఎడ్ల భగవంతు ఉన్నారు.

ఆత్మకూరు(ఎం) : మండలంలోని మొరిపిరాల ప్రాథమికోన్నత పాఠశాలలో స్వపరిపాలన వేడుకలను నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. వివిధ హోదాల్లో నటించి చక్కని ప్రతిభ కనబర్చారు. అనంతరం విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పాల్గొన్న విద్యార్థులకు దాత సామ పద్మారెడ్డి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బద్దం కల్పనా వెంకట్‌రెడ్డి హెచ్ఎం యాస పద్మారెడ్డి, ఉపాధ్యాయులు ముత్యం అశోక్, వి.సుజాత, జె.కరుణాకర్, నాగమల్లు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మోత్కూరు : మోత్కూరు మునిసిపాలిటీ పరిధిలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్లో ఉన్న బోరు నుంచి సుందరయ్య కాలనీకి నీరు అందించడానికి, 11వ వార్డులో అన్నెపు మురళి ఇంటి నుంచి మంచినీటి పైపు లైన్ల విస్తరణ పనులను మునిసిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవితలక్ష్మీనర్సింహారెడ్డి గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ సి.శ్రీకాంత్, వైస్‌చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, కౌన్సిలర్లు పురుగుల వెంకన్న, కారుపోతుల శిరీష, లెంకల సుజాత పాల్గొన్నారు.

భువనగిరి రూరల్: మండలంలోని అనంతారం ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో మాక్ అసెంబ్లీ కార్యక్రమం నిర్వహించారు. అసెంబ్లీ సమావేశంలో గవర్నర్, స్పీకర్, అధికార, ప్రతిపక్ష నాయకుల పాత్ర ఏ విధంగా ఉంటుందో విద్యార్థులు చక్కగా ప్రదర్శించారు.

చౌటుప్పల్ రూరల్ : విద్యార్థులు క్రమశిక్షణతో చదివి మంచి ఫలితాలను సాధించాలని అల్లాపురం సరళ మైసమ్మ దేవాలయ చైర్మన్ అర్థ వెంకట్‌రెడ్డి కోరారు. చౌటుప్పల్ మండలం అల్లాపురంలోని ప్రాథమిక పాఠశాలకు రూ. లక్ష విలువైన కంప్యూటర్స్‌ను వెంకట్ రెడ్డి విరాళంగా అందజేశారు.

నియామకాలు



పెంటయ్య

తుర్కపల్లి: తుర్కపల్లి మండలం మాధాపూర్ గ్రామానికి చెందిన యాట పెంటయ్యను బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ గురువారం జిల్లా కేంద్రంలో ఆయనకు నియాక పత్రాన్ని అందజేశారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర నాయకులు కాసం వెంకటేశ్వర్లు, దాసరి మల్లేశం, పడాల శ్రీనివాస్, మండల నాయకులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా యాట పెంటయ్య మాట్లాడుతూ మండలంలో పార్టీ శేణులకు అందుబాటులో ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

చౌటుప్పల్ రూరల్: బీజేపీ మండల అధ్యక్షుడిగా చినుకని మల్లేశం జిల్లా కమిటీ నియమించింది. చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామానికి చెందిన చినుకని మల్లేశం గత మూడున్నర దశాబ్దాలుగా బీజేపీ కి సేవలను అందిస్తున్నారు.

సంస్థాన్ నారాయణపురం: బీజేపీ మండల అధ్యక్షుడిగా మండలంలోని అల్లం దేవిచెరువు గ్రామానికి చెందిన సుర్వి రాజుగౌడ్ నియమితులయ్యారు.

అడ్డగూడూరు: బీజేపీ మండల అధ్యక్షుడిగా ననుబోతు సైదులు యాదవ్ నియమితులయ్యారు.

వలిగొండ: బీజేపీ మండల అధ్యక్షుడిగా బోళ్ల సుదర్శన్ నియమితులయ్యారు. జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. బోళ్ల సుదర్శన్ విద్యార్థి దశలో ఏబీవీపీ పట్టణ అధ్యక్షుడిగా పని చేశారు. విద్యార్థి హక్కుల కోసం ఉద్యమాలను ఆసగించారు.

భూదాన్‌పోచంపల్లి: బీజేపీ మునిసిపల్ కమిటీ అధ్యక్షుడిగా డబ్బికార్ సాహేష్‌ను పార్టీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ నియమించారు. ఈ మేరకు సాహేష్‌కు నియామక పత్రాన్ని అందజేశారు.

యాదగిరిగుట్ట రూరల్: బీజేపీ పట్టణ అధ్యక్షుడిగా కర్రె ప్రవీణ్ నియామకమయ్యారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ చేతుల మీదుగా నియామాక పత్రాన్ని తీసుకున్నారు.

గుండాల: బీజేపీ మండల అధ్యక్షుడిగా మండలంలోని పెద్దపడిశాల మాజీ సర్పంచ్ రావుల మల్లేశం ఎంపికయ్యారు. జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈసందర్భంగా మల్లేశం మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని మల్లేశం అన్నారు.

ఆలేరు రూరల్: బీజేపీ మండల అధ్యక్షుడిగా మండలంలోని టంగుటూరు గ్రామానికి చెందిన పూజారి కుమారస్వామిని నియమిసూ పార్టీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కుమార స్వామి మాట్లాడుతూ బీజేపీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానన్నారు. కార్యకర్తలు సైనికులుగా పని చేస్తూ పార్టీ అభివృద్ధికి సహకరించాలని కోరారు.



గోవర్ధన్‌రెడ్డి

చౌటుప్పల్ టౌన్ : బీజేపీ చౌటుప్పల్ మునిసిపాలిటీ అధ్యక్షుడిగా కంచర్ల గోవర్ధన్‌రెడ్డిని పార్టీ జిల్లా కమిటీ నియమించింది. ఈ సందర్భంగా గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ మూడున్నర దశాబ్దాలుగా బీజేపీ కార్యకర్తగా పని చేస్తున్నానని, తాను బీజేపీకి చేస్తున్న సేవలను గుర్తించి, మునిసిపాలిటీ బాధ్యతలను అప్పగించడం హర్షనీయమని అన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో మునిసిపాలిటీలో బీజేపీకి మెజార్టీ ఓట్లు తెచ్చేందుకు కార్యకర్తల సహకారంతో శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని, నరేంద్రమోదీ మరోమారు దేశ ప్రధాన మంత్రిగా కావడం ఎంతో అవసరమని అన్నారు.